


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 23 మే 2025 16 పేజీలు




# రామ లక్ష్మణ జానకి...
# జై భోలో హనుమాన్‌కీ..





- “అంజన్న “స్వాములతో కాషాయమైన “కొండగట్టు”...
- లక్షలాదిగా తరలివచ్చిన దీక్షపరులు భక్తులు
- ముగిసిన పెద్ద “హనుమాన్ జయంతి” ఉత్సవాలు...
- పనులను పర్యవేక్షించిన కలెక్టర్, ఎస్పీ

సూర్య మల్యాల....

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ముత్యంపేటలోని శ్రీ ఆంజనేయస్వామి పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు ఈనెల 20న ప్రారంభమై 22 గురువారం ముగిశాయి.. హనుమాన్ పెద్ద జయంతి కావడంతో గురువారం తెల్లవారుజామున అంజన్న దీక్ష పరులుభక్తులు లక్షలాదిగా కొండగట్టుకు తరలివచ్చి దర్శనం చేసుకున్నారు.

2లో







### లేఖలు రాసి దులుపుకోవడం కాదు.. ఎవరి హయాంలో
## రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో చూడండి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- జమ్మికుంట-రైల్వే స్టేషన్‌ను “అమృత్ భారత్”లో చేరుస్తాం
- కరీంనగర్ తిరుపతి రైలు వారానికి 4సార్లు నడిచేలా చర్యలు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్‌గా కరీంనగర్ రైల్వే స్టేషన్ల ప్రారంభం
- కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి పొన్నం, ఎమ్మెల్సీలు

“గతంలో బీఆర్ఎస్ సహా కొంతమంది నాయకులు ప్రతిదానికి లేఖలు రాసి చేతులు దులుపుకున్నరు. ఇప్పుడు ఇంత (మిగతా 2లో)



### ఏది చిన్న యుద్ధం....
## ఎవరు గొప్ప ఖర్గేజీ

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- పెహల్గాం ఘటనకు 15 రోజుల్లోనే భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది
- పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాలన్నింటినీ ధ్వంసం చేసింది
- రాహుల్ గాంధీవి దేశ ద్రోహ వ్యాఖ్యలు
- దేశ విచ్ఛిన్న శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకే హిందూ ఏక్తా యాత్ర
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

7లో



# రామ లక్ష్మణ జానకి....జై భోలో హనుమాన్ కీ...

**సూర్య మల్యాల...**

లక్షలాది అంజన్న మాల ధారణ స్వాములు భక్తులుకోనేరులో స్నానమాచరించి అనంతరం మాల విరమణ చేసుకుని క్యూపద్ధతిలో గంటలు కొద్ది వేచి ఉండి అంజన్నను దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అంజన్న స్వామికి కొంతమంది ఇరుముడితో వచ్చిన స్వాములు దర్శనం చేసుకున్నా అనంతరం ఇరుముడి మొక్కులను సమర్పించారు. గురువారం తెల్లవారుజామున నుండే కొండగట్టుకు భక్తులు అంజన్న మాల ధారణ స్వాములతాకిడి ఎక్కువైంది.. దీంతో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి బుధవారంఅర్ధరాత్రి వరకు పార్కింగ్ క్యూ పద్ధతి మాల విరమణ చేసుకునే ప్రాంతంతోపాటు ఆలయ పరిసర ప్రాంతాలలో ఎప్పటికప్పుడు కలియ తిరుగుతూ పర్యవేక్షిస్తూ కిందిస్థాయి సిబ్బందిని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచినీటి వసతి మౌలిక వసతులు ఆలయ అధికారులు కల్పించారు.. వైద్య సిబ్బంది భక్తులకు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సమస్యలు తలెత్తిన వారికి ఎప్పటికప్పుడు వైద్యం అందించారు.. పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రం తోపాటు మహారాష్ట్ర చత్తీస్గడ్ ఇతర రాష్ట్రాల నుండి భక్తులు సామలు లక్షలాదిగా వాహనాలు పాదయాత్ర ద్వారా తరలివచ్చి అంజన్నను దర్శనం చేసుకున్నారు.. అన్ని దారులు కొండగట్టు అంజన్న వైపే అన్న చందంగా ప్రధాన రోడ్లు అంజన్న స్వాముల పాదయాత్రతో కాషాయమైపోయాయి. జై హనుమాన్ జై శ్రీరామ్ అంటూ పాదయాత్రలో అంజన్న స్వాములు కొండగట్టు చెంతకు చేరుకొని దర్శనం చేసుకుంటున్నారు.



**అంజన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు...**

కొండగట్టు ఆంజనేయస్వామి వారికి గురువారం ఉదయమే విశేష అభిషేకం తులసి అర్చన ప్రత్యేక వస్త్రం అలంకరణ సహస్ర నాగవల్లి అర్చన హెూమం మహా పూర్ణాహుతి ఉత్సవమూర్తి ఉయ్యాల సేవ తీర్థ ప్రసాద వితరణ సహస్రమార్చన కుంకుమార్చన ఒడి బియ్యం సహస్ర దీపాలంకరణ తోపాటు తదితర పూజలను వేద పండితులు మంత్రోచ్చారణల మధ్యన ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు....

**- వర్షంతో తంటాలు పడ్డ దీక్షపరులు భక్తులు...**

పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో బుధవారం సాయంత్రం గురువారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.. కానీ అంజన్న దర్శనం కోసం వచ్చిన భక్తులకు దీక్షపరులకు మాత్రం వర్షంలో తడుస్తూ నానా తంటాలు పడ్డారు.

**- కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ప్రముఖులు**

హనుమాన్ పెద్ద జయంతి వేడుకల సందర్భంగా గురువారం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని చొప్పదండి ఎమ్మెల్యే సత్యం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు అలాగే పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు స్వామివారి ని దర్శించుకున్నారు వారికి ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు







# వేదమంత్రోచ్చారణల మధ్య జరుగుతున్న ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం

## - హెూమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలో పాతవాడలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన ఉత్సవ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం రెండో రోజు వేదమంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయ బద్ధంగా జరిగింది. గురువారం ఉదయం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన యాగశాలలో వేదమంత్రోచ్చారణల మధ్య వేద పండితులు వేదాలను పటిస్తూ యాగం నిర్వహించారు. ఈ యాగంకు హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, ఆలయ చైర్మన్ క్యాస చక్రధర్ దంపతులు పాల్గొన్నారు. యాగమనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదానం జరిపారు. ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి విరాళాలు ఇచ్చిన దాతలను ఆలయ కమిటి ఘనంగా సన్మానించింది. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్న జీయర్ స్వామి ఆలయ దర్శనం అనంతరం యాగంలో పాల్గొని అనంతరం భక్తులకు ప్రవచనాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో దాతలు మోహన్ రావు, తిరుపతిరావు, వర్ధినేని రవీందర్ రావు, గందె శ్రీనివాస్, ముత్యం రాజు, కమిటి సభ్యులు ఆకుల సదానందం, బుర్ర నటరాజ్, గట్టు మహదేవ్, కాసార్ల శ్రీహరి, యతిపతి అరుణ్ కుమార్, అకినపల్లి శ్రావణ్, క్యాస కమల్ కుమార్, చిదురల నాగరాజు, కరుణ శ్రీ - కుమారస్వామి ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



పవనసుత హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం హుజురాబాద్ పట్టణం, మండలంలోని వివిధ హనుమాన్ దేవాలయాల్లో జయంతి వేడుకలు భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో భారీ సంఖ్యలో భక్తులు హాజరై ఆంజనేయ స్వామిని దర్శించుకుని తమ కోరికలను తీర్చాలని వేడుకున్నారు. పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల హనుమాన్ దేవాలయంలో సైతం భక్తులు భారీ సంఖ్యలో వచ్చి పూజలు నిర్వహించారు. చెల్పూర్, పెద్ద పాపయ్యపల్లి, ఇప్పల నర్సింగాపూర్, కందుగుల, పోతిరెడ్డి పేట, సిర్సపల్లి, తదితర గ్రామాల్లో ఆంజనేయ భక్తులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ దీక్షాపరులు అనంతరం అన్నదానం నిర్వహించారు.

## లేఖలు రాసి దులుపుకోవడం కాదు....ఎవరి హయాంలో

# రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో చూడండి

(మొదటి పేజి తరువాయి)

అభివృద్ధి జరుగుతుంటే ఇదంతా మావల్లే జరిగిందని వాళ్లు ప్రచారం చేసుకుంటున్నరు. మాటలు కాదు... బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి" అంటూకేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. గురువారం దేశవ్యాప్తంగా ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంజయ్ తోపాటు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, రైల్వే శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఎవరి హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణే నిదర్శనమన్నారు. అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను సైతం అమృత్ భారత్ పథకంలో చేర్చి ఆధునీకరిస్తామన్నారు. కరీంనగన్ నుండి హసన్ పర్తి వరకు 61 కి.మీల నూతన రైల్వే లేన్ నిర్మాణంపై సర్వే పూర్తి చేసి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేశామన్నారు. ఈ నూతన లేన్ నిర్మాణానికి రూ.1480 కోట్ల వ్యయం అవుతు ఒదని డీపీఆర్ లో పేర్కొన్నారని, దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు నడపాలని తనతోపాటు పొన్నం ప్రభాకర్ సైతం లేఖలు రాశారని, అయితే రద్దీ, సాంకేతిక కారణాల రీత్యా అది సాధ్యపడలే దన్నారు. వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.దేశవ్యాప్తంగా "అమృత్ భారత్" పథకం కింద ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులందరికీ నమస్కారం. దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను "అమృత్ భారత్" పథకం కింద ఆధునీకరిస్తున్నం... వీటిలో రూ.2 వేల కోట్ల వ్యయంతో ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించుకోవడం సంతోషం అని అన్నారు. ఏ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితేనే ఆ దేశ ఆర్ధిక వ్యవస్థ పరుగులు పెడతుంది. ఈ మూడు రంగాల అభివృద్ధి తరువాతే అమెరికా అగ్రరాజ్యమైంది. ఇది



గమనించే రోడ్లు, రైల్వే, ఏవియేషన్ రంగాలపై మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారు... మోదీ పట్టుదల, అకుంఠిత దీక్షవల్లే ఇయాళ రైల్వే స్టేషన్ల రూపురేఖలన్నీ మారిపోతున్నయనీ అన్నారు.మోదీ పాలనలో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. గత 11 ఏళ్లలో తెలంగాణలో 20కి పైగా ప్రాజెక్టులు... 2,298 కిలోమీటర్ల మేర పనులు చేపట్టినం. ఒక్క తెలంగా ణలోనే 42 వేల 119 కోట్ల రూపాయల విలువైన రైల్వే పనులు ప్రస్తుతం వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే బడ్జెట్ లో తెలంగాణ రైల్వే ప్రాజెక్టులకు 5 వేల 337 వేల కోట్ల రూపాయలు కేటాయించమని అన్నారు.వచ్చే నెలాఖరులోగా ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో ఒక లైన్ ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం అని . అన్నారు.

# హుజురాబాద్ ఏసిపి గా పదవి బాధ్యతలు స్వీకరించిన మాధవి

**సూర్య, హుజురాబాద్:**



హుజురాబాద్ నూతన ఏసిపిగా వాసంశెట్టి మాధవి గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం హుజురాబాద్ ఏసిపి గా పని చేసిన సిహెచ్ శ్రీనివాస్ జీ హైదరాబాద్ డిజి కార్యాలయానికి బదిలీ కాగా కరీంనగర్ లో పనిచేస్తున్న మాధవి హుజురాబాద్ కు బదిలీ పై వచ్చారు. కాగా మాధవి హుజురాబాద్ సిఐగా పని చేసిన కాలంలో డైనమిక్ లేడీ ఆఫీసర్ గా పేరు సంపాదించింది. కరోనా సమయంలో హుజురాబాద్ లో వ్యాధి పెరగకుండా ఉండేందుకు వైద్య బృందంతో పాటు సిఐ గా ఆమె సేవలను ఈ ప్రాంత ప్రజలు మర్చిపోరు. ఇంతే కాకుండా లాక్ డౌన్ సమయంలో వాహనాలు బందు ఉన్న సమయంలో ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి నడిచి వెళ్లే పాదచారులకు ఆమె ఎంతో సహాయం చేసింది. మహిళలకు ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే అవతలి వ్యక్తి ఎంతటి వారైనా గట్టిగా మందలించి అవసరమైతే రెండు తగిలించేది. ఫైర్ బ్రాండ్ గా పేరొందిన మాధవి హుజురాబాద్ ఏసిపి గా పదవి బాధ్యతలు స్వీకరించడంతో ఈ ప్రాంత ప్రజలు శాంతిభద్రతలు సక్రమంగా ఉంటాయని, తమకు ఎలాంటి బాధలున్న నేరుగా చెప్పుకోవచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# ఏసిపి ని కలిసిన మానవ హక్కుల నాయకురాలు లత

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నూతన ఏసిపి వి. మాధవిని గురువారం మర్యాదపూర్వకంగా మానవ హక్కుల జిల్లా ఉపాధ్యక్షురాలు పులుగు లతారెడ్డి పూల మొక్క అందించారు. మీ పదవి కాలంలో శాంతిభద్రతలు చక్కగా ఉంటాయని, మహిళల హక్కుల రక్షణ సక్రమంగా ఉంటాయని ఆమె ఆకాంక్షించారు.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 23 మే 2025 3

# మాదకద్రవ్యాలు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ - మండల స్థాయిలో డ్రగ్స్ నియంత్రణ పై సమావేశాలు నిర్వహించాలి**
**- గ్రామాలలో గంజాయి పై సమాచారం అందితే వెంటనే పోలీసులకు తెలియజేయాలి**
**- డ్రగ్స్ నియంత్రణ పై జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశం నిర్వహించిన కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లాలో మాదకద్రవ్యాలు (డ్రగ్స్) నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం వారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని ఎస్పీ మహేష్ బి గీతే, ఇతర అధికారులతో కలిసి నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచా రం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, పాఠశాలలో పరిసరాల్లో ఉన్న పాన్ షాప్ వంటి వాటి పై నిఘా పెట్టాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభం జరిగిన తర్వాత డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడా కూడా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా చూడాలని అన్నారు. ప్రతి మండలంలో తహసిల్దార్, ఎంపిడిఓ, పోలీస్, మండల వ్యవసాయ అధికారి వైద్య అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి డ్రగ్స్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు జరుగుతుందో పరిశీలించి దాని నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్న బార్, వైన్ షాప్ ప్రభుత్వ నిర్దేశిత సమయపాలన పాటించేలా చూడాలని అన్నారు. జిల్లాలో ఉన్న సినిమా థియేటర్ల పరిసరాలను రాత్రి సమయంలో ఆకస్మికంగా తనిఖీలు చేయాలని, జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు, ఇటుక బట్టీల వద్ద అసిస్టెంట్ లేబర్ అధికారి ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వీటిలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలు వివరించే వీడియోలను, పోస్టర్లను ప్రదర్శించాలని అన్నారు. డ్రగ్స్ పరీక్షల నిర్వహణకు అవసరమైన యూరిన్ కిట్లను పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారుల వద్ద అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని కలెక్టర్ వైద్యారోగశాఖ అధికారికి సూచించారు. కళాశాలలో సడన్‌గా వింతగా ప్రవర్తించే విద్యార్థులను గుర్తించాలని, ఎవరైనా డ్రగ్స్ గంజాయి తీసుకుంటున్నట్లు తెలిస్తే వారికి అవసరమైన కౌన్సిలింగ్ అందజేయాలని అన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ స్థాయి నుంచి డ్రగ్స్, గంజాయి అలవాటు ఉన్నట్లు ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ సెక్షన్ సూపరిడెంట్ ప్రవీణ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలీ బేగం, అసిస్టెంట్ లేబర్ అధికారి నాజర్ అహ్మద్, డ్రగ్ ఇన్స్పెక్టర్ భవాని, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష, ఎక్సైజ్ విద్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షను సజావుగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**- గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించిన కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణపై ఎస్పీ మహేష్ బి గీతేతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, మే 25 ఆదివారం నాడు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలకు సిరిసిల్ల జిల్లాలో 65 మంది అభ్యర్థులు హాజరవుతారని, గీత నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నోడల్ అధికారిగా ఈ పరీక్షలు జరుగుతాయని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు ప్రశ్నాపత్రాలు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ & చేతి గడియారాలు అనుమతి లేదని అన్నారు. పరీక్షల ముగిసిన తర్వాత అభ్యర్థుల జవాబు పత్రాలను సీజ్ చేసి ఎస్కార్ట్ తో కన్వీనర్ జేఎన్టీయూ హైద్రాబాద్‌కు పంపాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రంలో ప్రతి బెంచ్ కు ఒక అభ్యర్థి ఉండేలా చూడాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 10 గంటలకు మూసివేయడం జరుగుతుందని గేటు మూసివేసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించవద్దని పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలలో గోడ గడియారాలు ఏర్పాటు చేయాలని, ప్రతి అరగంటకు అభ్యర్థులకు సమయం తెలిసేందుకు మోగాలని, పరీక్ష కేంద్రాల పరిసరాల్లో న జిరాక్స్ షాపులను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ ప్రిన్సిపల్ శారద ఎం.డి.సెస్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డున పడేసిన రోడ్డు ప్రమాదం

**- అండగా నిలిచిన కేటీఆర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఎడారి దేశంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లా వాసికి అన్ని తానై అండగా నిలిచారు మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్. సౌదీలో 15 రోజుల క్రితం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు తనతో పాటు ప్రయాణిస్తున్న 8 మంది మృతి చెందగా, మండేపల్లికి చెందిన మంద మహేష్ తీవ్ర గాయాలతో బయటపడ్డారు. సెల్ఫీ వీడియో ద్వారా తనను స్వదేశానికి తీసుకెళ్ళాలని కేటీఆర్ ను వేడుకోగా ఆయన వెంటనే స్పందించారు. మహేష్‌కి ఫోన్ చేసి ధైర్యం చెప్పడం తోపాటు ఆదుకుంటానని భరోసానిచ్చారు. కేటీఆర్ చొరవతో మహేష్‌కు ట్రీట్మెంట్ చేస్తామని అంగీకరిస్తూ హైదరాబాదుకు చెందిన కిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం సౌదీలోని ప్రభుత్వ ఆసుపత్రికి లేఖ రాయగా అక్కడ ప్రభుత్వం అంగీకరించింది. కేటీఆర్ సూచనల మేరకు సౌదీ ఆసుపత్రి నుంచి బాధితుడు మహేష్ గురువారం స్వదేశానికి చేరుకున్నారు. హైదరాబాద్ ఎయిర్ పోర్టు నుంచి నేరుగా మహేష్ ను స్థానిక నాయకులు కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించే ఏర్పాట్లు చేశారు. తన విజ్ఞప్తికి స్పందించి స్వదేశానికి వచ్చే ఏర్పాట్లు చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## దళిత వైతాళికుడు, సంఘ సంస్కర్త భాగ్యరెడ్డివర్మ

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘ సంస్కర్త, దళిత వైతాళికుడని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే కొనియాడారు. గురువారం భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం దళితుల హక్కులు, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని, హైదరాబాద్ సంస్థానంలో అనేక దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వేల మంది విద్యార్థులకు విద్య అందించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడని కొనియాడారు. స్వాతంత్ర్య రాక ముందే సమాజంలో నెలకొని ఉన్న అనేక సామాజిక వివక్షత లు, అసమానతలు, మూఢ నమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారని వెల్లడించారు. జోగిని, దేవదాసి వ్యవస్థలపై పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మ, ఆర్.ఐ యాదగిరి, ఆర్.ఎస్.ఐ జునైద్, కార్యాలయా సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవోపేతంగా గంగాధర క్షేత్రంలో సప్తమవార్షికోత్సవం

**సూర్య ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంటలో శ్రీ గంగాధర క్షేత్రంలో “సప్తమ వార్షికోత్సవం” సంధర్భంగా నవచండీ మహాయాగ సహిత శతరుద్రాభిషేక కార్యక్రమం వైభవోపేతంగా గురువారం జరిగింది. ఈ సంధర్భంగా ఆలయాన్ని సుందరంగా తయారు చేయారు. స్పటిక లింగానికి అభిషేకం నిర్వహించారు. వినాయకుడికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శతరుద్రాభీషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మూగు నాగరాజు శర్మ, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

## అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య గంభీరావుపేట**



పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రం లోని అతి పురాతన రావి చెట్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణా..

**సూర్య బోయినపల్లి**



మండలం కొదురుపాక జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల వృత్యాంతర శిక్షణ రెండవ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్ మండల విద్యాధికారి ఎన్ శ్రవణ్ కుమార్, ఆర్పీలు జగన్మోహన్, రవికుమార్, నరేందర్, చంద్రశేఖర్, కుమారస్వామి, కనకయ్య, సురేంద్ర స్వామి ఆధ్వర్యంలో మాథెమాటిక్స్ మెలకువలను ఆర్పీలు, ఉపాధ్యాయులకు బోధించారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# జల దిగ్బంధంలో జగిత్యాల

## - రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలమయమైన రోడ్లు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జగిత్యాల జల దిగ్బంధం అయ్యింది. జగిత్యాల జిల్లా కేంద్రంలోని గంజ్ ప్రాంతంలో, దుకాణాల లోకి వరద నీరు చేరింది. అంగడి బజార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, బస్ డిపో ప్రాంతంలో రోడ్డుపై నీరు నిలిచి చెరువులను తలపిస్తుంది. పార్కు సందులో రోడ్డుపై వర్షపు నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని ఆ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం రాకముందే పరిస్థితి ఇలా ఉంటే రాబోయే రోజుల్లో జగిత్యాల జిల్లా కేంద్రంలోని అనేక కాలనీల్లో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవలసి ఉండవచ్చని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**- ఆర్డివో కార్యాలయం సమీపంలోనే**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా సమీపంలో ఆర్డివో కార్యాలయం సమీపంలోనే ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలిచి సమీపంలోని దుకాణాల్లోకి నీరు చేరింది. దీంతో యజమానులు దుకాణాల్లోని సామాగ్రి తడవకుండా అష్టకష్టాలు పడుతున్నారు. డివిజన్ బాస్ కార్యాలయం సమీపంలోనే పరిస్థితి ఇలా ఉందని, మిగతా లోతట్టు ప్రాంతాల పరిస్థితి ఏమిటని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన దాన్యం**

జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిలువ ఉన్న దాన్యం రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దాదాపు తడిసిపోయింది. జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యాన్ని రైతులు పండించగా మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల దాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించారు. కొనుగోలు కేంద్రాల్లో ఇంకా సుమారు లక్షనర మెట్రిక్ టన్నుల దాన్యం నిలువ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ దాన్యం దాదాపు తడిసిపోయినట్టు సమాచారం. కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని వీలైనంత త్వరగా కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని రైతులు కోరుతున్నారు.







## మ్యాదరి భాగ్యరెడ్డి వర్మ పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

**- కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



మ్యాదరి భాగ్యరెడ్డి వర్మ పోరాట స్ఫూర్తి మనం దరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన మ్యాదరి భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మ్యాదరి భాగ్య రెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, దళిత సంఘ నాయకులు జిల్లా అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## లింగ సమానత్వంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

**- అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



లింగ సమానత్వంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ బి ఎస్ లత అన్నారు. స్థానిక ఓల్డ్ హై స్కూల్ జగిత్యాలలో జరుగుతున్న ఐదు రోజుల ఉపాధ్యాయులు వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి హాజరై వారు ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ లింగ సమానత్వం పై వారు మాట్లాడుతూ మహిళలకు పురుషులకు రాజ్యాంగం సమాన హక్కు కల్పించింది అని మన పాఠశాలలో గాని, మన ఇంటిలో గాని బాల బాలికలను సమానంగా చూడాలని వారి కోరారు విద్యార్థులను బాగా చదివించాలి. ముఖ్యంగా బాలికల విద్యను ప్రోత్సహించాలని మంచి విద్యావంతురాలైన స్త్రీ కుటుంబాన్ని చక్కగా పోషిస్తుందని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు చాలా చక్కగా పనిచేస్తున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి చంద్రకళ, రిసోర్స్ పర్సన్స్ సిహెచ్ పి శ్రీనివాస్ నాయుడు, కృష్ణ సాయి, రాజకుమార్, చంద్రశేఖర్, దేవేందర్ రెడ్డి, జగదీశ్వర్, పిఆర్‌టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అకాల వర్షంతో రైతన్నకు నష్టం

**- కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్ద అవుతున్న ధాన్యం**

**- త్వరితగతిన కొనుగోళ్లు పూర్తి చేయాలి**

**సూర్య ఎండపల్లి**



ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంట అకాల వర్షం ఈదురు గాలులతో తడిసి ముద్దైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని రైతన్న కంటనీరు పెడుతున్నారు. ఇప్పటికే చీడ పురుగులు కారణంగా అప్పులు తెచ్చి పెట్టి పంటను కాపాడుకున్న అకాల వర్షం రూపంలో అన్నదాత కంట కన్నీరు మిగిలింది. మండల వ్యాప్తంగా గురువారం సాయంత్రం భారీ వేగంతో ఈదురుగాలులు వర్షం కురవడం తో మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలలో ఉన్న వారి దాన్యం తడిసి ముద్ద అవుతున్నాయి అలాగే కొనుగోలు కేంద్రాలలో వర్షపు నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి .మొక్కజొన్న వరి ధాన్యం, మామిడి రైతులు అనుకోకుండా వచ్చిన వర్షం ఈదురు గాలుల కారణంగా రైతులు నష్టపోయారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లను వేగవంతం చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

## రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూకు 245 మంది అభ్యర్థులు హాజరు

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో గురువారం రాజీవ్ యువ వికాసం ఇంటర్యులకు 245 మంది దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరైనట్టు ఎంపిడివో శంకర్ తెలిపారు. కథలాపూర్ లోని కెడిసిసి బ్యాంక్, యూనియన్ బ్యాంక్, దక్కన్ గ్రామీణ బ్యాంక్,కోరుట్ల యూనియన్ బ్యాంక్, తంద్రియాల ఎస్‌బిహెచ్ బ్యాంక్ అధికారులు హాజరై దరఖాస్తు దారులను ఇంటర్వ్యులు చేశారని తెలిపారు. రుద్రంగి యూనియన్ లో రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకున్న ఎస్సి,ఎస్టీ, బిసి, మైనారిటీ అభ్యర్థులకు ఈ నెల 27న మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్‌కు ఘన సన్మానం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఉత్తమ ఎస్ హెచ్ ఓ గా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్,డిజిపి నుండి ప్రశంస పత్రం అందుకున్న ఎస్ఐ అనిల్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలో 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లో ఎస్.హెచ్.ఓలుగా ఎంపిక కాగ అందులో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ఉత్తమ ఎస్.హెచ్.ఓగా ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. క్యూఆర్ కోడ్, సిటిజన్ ఫీడ్ బ్యాక్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచి తెలంగాణ డిజిపి డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా బుధవారం ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ బెస్ట్ ఎస్.హెచ్.ఓగా అవార్డును, క్యాష్ రివార్డును డిజిపి చేతుల మీదుగా హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో అందుకోవడం గొప్ప విషయం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మాజీ పట్టణ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కొడిమ్యాల దీపక్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## గంగాసాగర్‌కు బంటుపేట యూత్ అధ్యక్షుడి సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జాతీయ వైద్య విధాన రాజ్యాంగ సవరణ, ఆమోద కమిటీ మెంబర్ గా పట్టణానికి చెందిన పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గంగాసాగర్ ఎన్నిక కాగా గురువారం బంటుపేట యువసేన అద్యక్షుడు బిట్లుగు కార్తీక్ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట జంగం విజయ్, పొట్ట లక్ష్మి నర్సయ్య, నీరటి సురేష్, కమటం భరత్,కోట రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య పెగడపల్లి**



మండలంలోని పలు గ్రామాల్లోని అంజనేయ స్వామి దేవాలయాల్లో గురువారం తిరునక్షత్ర (హనుమాన్ జయంతి) పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని బతికపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి కొచ్చేరువు గుట్ట ఆలయంలో ఉదయత్ పూర్వం పంచామృతాభిషేకం, చందన లేపనం, షోడశోపచారాలు, మన్యుసూక్త హవనం, మహా పూర్ణాహుతి, తీర్థ, ప్రసాద గోష్టి, మహదాశీర్వచనం పలు ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు నాగరాజు శ్రీనివాసచార్య, మధుసూదనాచార్య మహేంద్ర చార్య, అభిలాష ఆచార్య చేఘనంగా నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్వహించిన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ఆనంద్ నగర్ లోని పంచముఖి హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అనంతరం అన్నదాన కార్యక్రమంను ప్రారంభించి నియోజకవర్గ ప్రజలకు పెద్ద హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్ఆర్ఎస్పి కాలువలను పరిశీలించిన కలెక్టర్

**సూర్య ఓదెల**

మండలంలోని ఎస్సారెస్పీ కాలువలను గురువారం రోజు కలెక్టర్ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న కాలువల పూడికతీత పనులు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టి పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కాల్వలను వర్షాకాలం లోగా మేయిన్ కేనాల్తో పాటు డిస్ట్రిబ్యూటరీ కాలువలు కూడా పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, రాబోయే 20 రోజుల లోగా కాల్వల పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మండలంలో ఉన్న దాదాపు 40 కిలో మీటర్ల మేర ఎస్సారెస్పీ కాలువలు, ఇతర నీటిపారుదల కాలువలు పూడికతీత, చెత్త తొలగింపు, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు ఉపాధి హామీ పథ కం కింద చేపట్టాలని, అవసరమైన చోట కాల్వ మరమ్మత్తు పనులు కూడా చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను అధిక సంఖ్యలో నియమించి వర్షాకాలం లోపు కాల్వ పూడికతీత పనులు పూర్తి చేయాలని, కాల్వ చివరి ఆయకట్టు వరకు నీటి ప్రవాహం చేరు కునేలా పనులు జరగాలని అన్నారు.ఈ పర్యట నలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభి.వృద్ధి అధికారి ఎం.కాళిందిని, ఓదెల ఎంపీడీవో తిరుపతి,ఎంపీఓ షబ్బీర్, ఏపిఓ రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం కలెక్టర్ రంగంపల్లిలోని సఖీ సెంటర్ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా రిలీఫ్ రావాలని, ఇటువంటి కేసులపై అధిక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. సఖీ సెంటర్ కు వచ్చిన మహిళల సమస్య పరిష్కారానికి కృషి చేసి వారిని రెగ్యులర్గా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. సఖి సెంటర్కు వచ్చే బాధితులకు అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని, వివిధ కేసులలో అవసరమైన సందర్భంలో న్యాయ సలహా సైతం అందించాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖనిలో ఒక మహిళను, ఆమె పిల్లలను 3 సంవత్సరాల పాటు అక్రమంగా నిర్బంధించిన మెస్త్రీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గోదావరిఖని ఏసిపిని ఆదేశించారు. ప్రస్తుతం ప్రతినెల దాదాపు 20 మంది మహిళలు సఖి సెంటర్ను ఆశ్రయిస్తున్నారని, గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ సఖీ సెంటర్ ద్వారా అందించే సేవల గురించి ప్రచారం కల్పించి, బాధితులకు సఖి సెంటర్ ద్వారా సేవలు అందించాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, సఖి సెంటర్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న పోలీసు అధికారులకు వీడ్కోలు

**సూర్య-గోదావరిఖని**



రామగుండం పోలీస్ కమీషనరేట్ స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏసీపీగా విధులు నిర్వహిస్తూ ఇటీవల హైదరాబాదులోని ఎస్.ఆర్. నగర్ ఏసిపిగా బదిలీ అయిన రాఘవేంద్రరావు, ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్తుండగా వారిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సీపీ గురువారం ఇక్కడి తన పోలీసు కార్యాలయంలో వారిని సన్మానించి, సత్కరించి విధుల పట్ల అంకితభావం, నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసిన అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం భక్తులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి, గంగారం గరుడ ఆంజనేయ స్వామి ఆలయాలు ఉదయం నుంచి భక్తులతో కిటకిటలాడాయి. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, చందనాభిషేకం, పంచామృత అభిషేకాలు, ప్రత్యేక హోమాలు పూజలు నిర్వహించారు. ఆంజనేయునికి ఇష్టమైన తమలపాకుల దండలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో భక్తులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయాల అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదం అందించి ఆశీర్వదించారు.

# విద్యుత్ ఘాతంతో 5 మేకలు మృతి

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో గాలివానకు కరెంట్ వైరు తెగి విద్యుత్ ఘాతంతో 5 మేకలు మృతి చెందాయి. పన్నూరు గ్రామానికి చెందిన పరుపవేణ రాజయ్యకి చెందిన ఒక మేక, ఉదుత రాయమల్లు ఒక మేక, తొట్ల కొమురయ్య 2 మేకలు, పేరుమల్ల శంకర్ ఒక మేక చనిపోవడం జరిగింది. ఒక్కొక్క మేక సుమారు రూ.20వేల వరకు ఉంటుందని మేకల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు.

# మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య పాలకుర్తి**



మండలంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పలు గ్రామాలలోని హనుమాన్ ఆలయాల్లో ఈ వేడుకలు జరిగాయి. భక్తులు ఆలయాలకు చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని కన్నాల శాల పల్లె జీడి నగర్ అనేక ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఆలయ కమిటీ నిర్వహణతో పాటు దాతల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. కన్నాలకు చెందిన కాంగ్రెస్ నాయకుడు, అరకాల సతీష్ అన్నదాన కార్యక్రమానికి 5000 ఆర్థిక సహాయాన్ని అందించారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో గురువారం ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఆంజనేయస్వామి విగ్రహానికి హనుమాన్ భక్తులు అభిషేకం చేశారు.హనుమాన్ మాల ధరించిన భక్తులు, యువకులు శ్రీ రామ భజన సంకీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కొమురయ్య, అంజయ్య, పర్వతాలు, ఓదెలు, కీర్తి ఓదెలు, గ్రామ యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



హనుమాన్ జయంతి వేడుకలను ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాలాధారులు దీక్ష విరమణ కోసం భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ జయంతి వేడుకలలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంజనేయస్వామి కరుణకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఎమ్మెల్యేను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, దుగ్యాల సంతోష్ రావు, సుల్తానాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్, పోల్సని సునీల్ రావు, పెద్దపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య పెద్దపల్లి రూరల్**







మండలంలోని పలుగ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయంలో హోమ పూజలు, అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్య క్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై కలెక్టర్కు పిర్యాదు

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నుండి వెళ్ళుతున్న రహదారికి అనుకోని నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి కోడూరి శ్రీనివాస్ ఈ నెల 16న జిల్లా కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో రోడ్డు విస్త రించే క్రమంలో ఇరువైపుల ఉన్న ఇళ్లను తొలగించి వేదల్పు చేశారు. అదే రోడ్డుకు ఇరువైల నూతననంగా నిర్మించే గృహాలకు, భవనాలకు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మరింత సెట్ బ్యాక్ను వదిలి నిర్మించాల్సి ఉందని తెలిపారు. ఇలాంటి నిర్మాణాలు చేపట్టి దుకాణాల సముదాయలకు ఇవ్వడం వల్ల నిత్యం రద్దీ ఏర్పడి ప్రజలకు, వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్తుతులు ఉన్నాయని తెలిపారు. నూతన నిర్మాణాలు చేపట్టినప్పుడు తప్పని సరిగా గ్రామ పంచాయతి అనుమతి తీసుకోవాలనే నిబంధన ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు పట్టించు కోవడం లేదని పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేసి అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేసి గ్రామస్తులకు మెరుగైన రాకపోకలకు ఇబ్బందులు తేలేత్తకుండా చూడాలని ఆయన పిర్యాదులో పేర్కొన్నారు.

# ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల న్యాయమైన కోరికలు తీర్చాలి

**సూర్య మంథని**

ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు తమ న్యాయమైన డిమాండ్లను బస్సుల యజమానులు సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గురువారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అద్దె బస్సు డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు కేతిరి మహేష్ మాట్లాడుతూ తమ ఒప్పందం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వేతనాలు పెంచాల్సి ఉండగా యాజమాన్యం ఇప్పటి వరకు ఆ నిబంధనను పట్టించుకోలేదని వాపోయారు. దీనికి సంబంధించి ఇప్పటి వరకు మూడుసార్లు అద్దె బస్సు ఓనర్లకు నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అద్దె బస్సు ఓనర్లు చర్చలకు వచ్చి తమ న్యాయమైన డిమాండ్లను ఒప్పుకోకపోవడంతో తప్పనిసరి పరిస్థితిలో సమ్మెకు దిగాల్సి వచ్చిందని అన్నారు. అనివార్యంగా ఈనెల 19 నుంచి సమ్మెను కొనసాగిస్తున్నామని అన్నారు. నిరవధిక సమ్మె కొనసాగుతూ నాలుగవ రోజుకు చేరినా అద్దె బస్సు యజమానులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఆర్టీసీ నిబంధనల ప్రకారం పూర్తిస్థాయి అర్హత కలిగి కరీంనగర్ లో ఏడు రోజులు, వరంగల్ లో ఏడు రోజులు శిక్షణ పొంది ఉన్నామని అన్నారు. సమ్మె సమయంలో తాత్కాలిక అర్హత లేని డ్రైవర్లను నియమించుకుని బస్సులు తిప్పుతున్నారని అన్నారు. అర్హత లేని డ్రైవర్ల వల్ల ప్రజలకు, ప్రయాణికులకు హాని కలిగే అవకాశం ఉందని




గుర్తు చేశారు.తమకు ఎక్స్ ప్రెస్ కరీంనగర్ ఆర్డినరీ నైట్ అవుట్ 25000, బిహెచ్ఇఎల్, పెద్దపల్లి, ఓదేడు, ఆరెంద 24000, రెండు డ్రెస్సులు, ఒక డ్రైవర్ కి సంవత్సరానికి ఒక జీతం పూర్తిగా ఇవ్వడం, బస్ పాస్ కనీసం 100 కిలోమీటర్ల వరకు ప్రతి డ్రైవర్‌కి ఇవ్వడం, ప్రతి నెల జీతం అయిదవ తేదీ లోపు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఏదైనా అనుకోని కారణాలవల్ల యాక్సిడెంట్ కానీ రోడ్డు మీద ఏదైనా ఇన్సిడెంట్ జరిగితే దాని పూర్తి బాధ్యత ఓనరు భరించాలని అన్నారు. ఏదైనా కారణం చేత డ్రైవర్ని విధుల నుండి తొలగించాలి అనుకుంటే 15 రోజుల ముందు డ్రైవర్ కి సమాచారం అందించాలన్నారు. ఏదైనా బస్సు సర్వీసింగ్ కు, మరమ్మతుకు తీసుకువెళ్లిన డ్రైవర్ కు ఆరోజు పూర్తి జీతం, తిండి ఖర్చులు ఓనరే భరించాలని అన్నారు. ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల యూనియన్ గౌరవ అధ్యక్షులు ఆకుల కిరణ్ మాట్లాడుతూ గతంలో ఓనర్లకు డ్రైవర్లకు మధ్య ఎన్నోసార్లు సానుకూల వాతావరణంలో ఒప్పందాలు కుదిరించామని అన్నారు. ఈసారి మాత్రం కొందరు ఓనర్లు మధ్యవర్తులను కించపరిచే విధంగా వ్యవహరించడం బాధాకరంగా ఉందని అన్నారు. మంథని కి చెందిన అద్దె బస్సు ఓనర్లు డ్రైవర్ల డిమాండ్లకు సానుకూలంగా స్పందించినా బయట నుంచి వచ్చిన అద్దె బస్సు ఓనర్లు సానుకూలంగా స్పందించడం లేదని వారి వల్లనే చర్చలు విఫలమయ్యాయని ఆరోపించారు. కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల కంటే 5 నెలల ముందే డ్రైవర్లు తమ డిమాండ్ నెరవేర్చాలని బస్సు యజమానులతో మాట్లాడినా చర్చలకు ముందుకు రాకపోవడం శోచనీయమని అన్నారు. అద్దె బస్సు ఓనర్లు తమ మొండి వైఖరి విడనాడి బేషరతుగా చర్చలకు రావాలని ఆకుల కిరణ్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ యాజమాన్యం సమ్మె విచ్చిన్నానికి ప్రయత్నిస్తున్నారని ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం, అద్దె బస్సు ఓనర్లు చొరవ తీసుకొని చర్చలకు ముందుకు వచ్చి డ్రైవర్ ల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి కె. సతీష్, కోశాధికారి ఎండి. అప్సర్, ఉపాధ్యక్షులు వి. శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఎన్ .సాగర్ ఆర్గనైజర్స్ బి.రాకేష్,డి. శ్రావణ్ ముఖ్య సలహా దారులు ఎండి.నయీం, పి.రాజయ్య ఐ. రవి,ఎస్ కే. షకీల్,ఏ. కోటేశ్వర్ కార్యవర్గ సభ్యులు జె.శ్రీనివాస్, ఎం. సాగర్, పి. బాపు, ఏ. శ్రీకాంత్, ఏ. నరేష్ ఇతర డ్రైవర్లు పాల్గొన్నారు.

## జీలుగా విత్తనాల పంపిణీ

**సూర్య గంభీరావుపేట**



మండల పరిధి లోని రైతులకు ఐకెపి, మండల సమైక్య కేంద్రం ద్వారా గురువారం జీలుగా విత్తనాలను మండల వ్యవసాయధికారి సలావొద్దీన్ పంపిణి చేశారు. అయన మాట్లాడుతూ మండలానికి 460 బస్తాలు వచ్చాయని, ఒకబస్తా 30 కిలోలు ఉంటుందని రెండున్నర ఎకరాలకు సరిపోతుందన్నారు. ధర రూ. 2137 ఉంటుందని తెలిపారు. పచ్చి రొట్ట వాడడం ద్వారా భూసారం పెరగడమే కాకుండా నేలలో సూక్ష్మజీవుల అభివృద్ధి జరిగి నేల గుల్లబారి పంటకు బలమైన వేరువ్యవస్థ ఏర్పడి అధిక దిగుబడును వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కోటలింగం యాదవ్ ఎడబోయిన ప్రభాకర్ గెరిగంటి రాజనర్సు, ఐకేపీ సీసీ లావణ్య, సి ఏ దేవా లక్మి పలువురు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య బోయినిపల్లి**



మండలం నీలోజిపల్లికి చెందిన ఎర్ర శోభ అనే మహిళ విద్యుత్ షాక్‌తో మరణించగా, ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. స్థానిక కాంగ్రెస్ నాయకులు కూస రవీందర్, ఎల్లేష్, మహేశ్వర్ రెడ్డిలతో పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు రూ.15,000 (పదిహేను వేల) ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యే.

## హనుమాన్ ఆశీర్వాదంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**- చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ గొపగోని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



హనుమాన్ ఆశీర్వా దంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డిలు అన్నారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం వద్ద, ఆశన్న పల్లి లోని హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ దీక్షపరులు ఇరుముడి ధరించగా కార్యక్రమములో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ స్వాములు కుల మతాల తారతమ్యం లేకుండా అందరూ కలిసి హనుమాన్ దీక్ష భూని ఒకే చోట పూజ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ధైర్యానికి, విజయానికి, భక్తికి ఆంజనేయ స్వామి ఆదర్శప్రాయుడని ఆ స్వామిని కొలవడం ఎంతో అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజన వేన సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు మంద వెంకన్న,చలిగంటి రామచంద్రం, మాదాసి సతీష్, మార్కెట్ డైరెక్టర్‌లు, నాయకులు ఎనగంటి రవి, కదురు మల్లారెడ్డి, మంద రాజిరెడ్డి, ద్యాగేటి రామచంద్రం, పోల్సాని సునీల్ రావు, గాజుల మోహన్, శ్రీనివాస్, సంపత్, హనుమాన్ దీక్షపరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో మహిళ మృతి

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం నిలోజిపల్లికి చెందిన ఎర్ర శోభ 46 ప్రమాదవశాత్తూ విద్యుత్ ఘాతంతో మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం బాత్రూంలో ఉన్న విద్యుత్ వైరు డోర్‌కు తాగడంతో మృతురాలు శోభ బాత్రూం డోర్ ముట్టుకోగానే విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. మృతురాలు వ్యవసాయ కూలీగా జీవిస్తుండగా ఉండగా భర్త రాజిరెడ్డి ఓ క్వారీలో పనిచేస్తున్నాడు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా విషయం తెలిసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మృతురాలి ఇంటికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి 15 వేలఆర్థిక సహాయాన్ని అందించారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**- ఎక్సైజ్ సీఐ గురునాథ్**


**సూర్య- సుల్తానాబాద్**



ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని సుల్తానాబాద్ ఎక్సైజ్ సిఐ గురునాథ్ అన్నారు. మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్ లో ఆంగ్ల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎక్సైజ్ సిఐ గురునాథ్, ఎస్ ఐ చిరంజీవిలు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కొన్ని సందర్భాల్లో పాన్, గుట్కా, మత్తు పదార్థాల అలవాటుకు లోనై వారి కుటుంబాలను తలదించుకునేలా చేస్తున్నారని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థుల కుటుంబ సభ్యులకు ఉపాధ్యాయులు తెలియజేయాలని సూచించారు. అనంతరం డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని ఉపాధ్యాయులచే ప్రతిజ్ఞ చేయించారు. శ్రీరామ చంద్ర మిషన్ స్పీకర్ మారుతి రాజు మాట్లాడుతూ హార్ట్ బేస్డ్ ఎడ్యుకేషన్, విద్యార్థుల్లో మానసిక వికాసం చెందే యోగా, ధ్యానం లకు ప్రాముఖ్యత ఇవ్వాలని అన్నారు. ఉపాధ్యాయులచే యోగా అభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ ఆరేపల్లి రాజయ్య, ప్రోగ్రాం అబ్జర్వర్ సి.హెచ్. ప్రద్యుమ్న కుమార్, ఆర్పీలు జి .జగదీశ్వర్, కె.శ్రీనివాస్, జె.శ్రీనివాస్, డి.నాగరాజు, సిఆర్పి. సదానందం, సిసిఓ. రజియా, అంతర్గాం, జూలపల్లి, సుల్తానాబాద్, రామగిరి, మంథని, ఎలిగేడు, కమాన్పూర్, ధర్మారం మండలాల ఆంగ్లం, సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం ధరఖాస్తుదారులకు ఇంటర్వ్యూ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల అర్బన్ మండలంలో రాజీవ్ యువ వికాసం ఎస్టి, ఈబిసి దరఖాస్తుదారులకు అర్బన్ ఎంపీడీవో కార్యాలయం లో గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 42 మందికి 41 మంది హాజరైనారు. మండల్ లెవెల్ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మండల స్పెషల్ ఆఫీసర్ రాజ్ కుమార్, ఎంపీడీవో విజయలక్ష్మి, కన్వీనర్ ఐకెపిసిసి గంగాధర్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ మహేష్, కేడీసీసీ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్లు శ్రీనివాస్, మండల సూపరిండెంట్ హాజరైనారు.

## గ్రామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సంస్థాగత ఎన్నికల దరఖాస్తు స్వీకరణ..

**సూర్య బోయినపల్లి**




మండల కేంద్రంలోని చెన్నాడి రాధమ్మ ఫంక్షన్ హాల్‌లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా గ్రామ శాఖ అధ్యక్షుల నియమం కోసం 23 గ్రామాల నుండి 127 మంది దరఖాస్తు చేసుకున్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల కోసం 8 మంది దరఖాస్తు వచ్చినాయి. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అబ్జర్వర్లు ఎం.కె ఫక్రుద్దీన్, చైతన్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటమే నా జీవిత లక్ష్యం

**- మారలేని రంజిత్ కుమార్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



గత పదిహేనేళ్లుగా ఎబివిపిలో క్రియాశీల పాత్రను పోషిస్తూ విద్యార్థుల సమస్యల పట్ల, సిరిసిల్ల జిల్లా ఉద్యమం,ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అనేక అంశాల పట్ల ఎన్నో ఉద్యమాలు చేసి,అరెస్టులు, అక్రమ కేసులు, జైలు శిక్ష అనుభవించానని మారవేని రంజిత్ కుమార్ అన్నారు.ప్రతి క్షణం నా కుటుంబా నికి,నాకు అండగా ఉన్న ఆర్ఎస్ఎస్, ఎబివిపి, బిజెపి, విహెచ్ పి,భజరంగ్ దళ్ వివిధ క్షేత్రాల్లో ఉన్న.శ్రేయోభిలాషులకు,న్యాయవాదులకు,మిత్రులకు రుణపడి ఉంటానని తెలిపారు.నాపై 70కి పైగా కేసులున్నా మీరందరూ అందించిన ధైర్యంతోనే పోరాటం చేశానని,మొదటి నుండి నేటి వరకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో నాపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించినందుకు సంస్థకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని,ఆర్ఎస్ఎస్,ఎబివిపి నేర్పిన జాతీయ భావజాలం,క్రమశిక్షణతోనే ఇన్ని సంవత్సరాలు సంస్థ గీత దాటకుండా పనిచేశానని అన్నారు.నేటినుండి నరేంద్ర మోదీ వికసిత భారత్ లక్ష్యంలో నా వంతు పాత్ర పోషిస్తానని,బిజెపి పార్టీలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, పెద్దలు విద్య సాగర్ రావు,ప్రతాప రామకృష్ణల ఆశీర్వాదంతో,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి నాయకత్వంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి సారథ్యంలో నా ప్రయాణం కొనసాగు తుందని తెలిపారు.నా జీవితమే పోరాటమని ఏ సమస్యకైనా అన్నివేళలా అందరికి అందుబాటులో ఉంటానని మారలేని రంజిత్ కుమార్ తెలిపారు.

# ఏది చిన్న యుద్ధం....ఎవరు గొప్ప ఖర్గేజీ

- పెహల్గాం ఘటనకు 15 రోజుల్లోనే భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది
- పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాలన్నింటినీ ధ్వంసం చేసింది
- రాహుల్ గాంధీవి దేశ ద్రోహ వ్యాఖ్యలు
- దేశ విచ్ఛిన్న శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకే హిందూ ఏక్తా యాత్ర
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిబండి సంజయ్ కుమార్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

"పాకిస్తాన్ పై చిన్నపాటి యుద్ధమే జరిగిందని భారత సైన్యం పోరాటాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను

















అడుగుతున్నా.... అమెరికా ట్విన్ టవర్స్ పై అల్ ఖైదా దాడి చేసి 6 వేల మందిని చంపితే... 10 ఏళ్ల దాకా అగ్రరాజ్యం ఏమీ చేయలేకపోయింది. 10 ఏళ్ల తరువాతే ఒసామా బిన్ లాడెన్‌ను పట్టుకుని చంపింది. కానీ పెహల్గాం ఘటన జరిన 15 రోజుల్లోనే ఉగ్రవాదుల అంతు చూసిన సైన్యం నా భారత సైన్యానిదే. మన ప్రధాని మోదీ.. ఎవరు గొప్ప?"అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు.కరీంనగర్ లో హనుమాన్ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే హిందూ ఏక్తా యాత్రలో భాగంగా ఆయన మాట్లాడుతూపాకిస్తాన్ లోపలకు వెళ్లి 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? పాకిస్తాన్ ఆర్మీకి చెందిన 11 మిలటరీ బేస్‌లను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? 20 శాతం మేరకు పాకిస్తాన్ మిలటరీ మౌలికవసతులను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? మన సైన్యం దెబ్బకు భయపడి యుద్ధం ఆపాలంటూ కాళ్లబేరానికి రావడం చిన్న యుద్ధమా?...ఏది చిన్న యుద్ధమో ఖర్గే సమాధానం చెప్పాలి."అని సవాల్ విసిరారు. రాఫెల్ విమానాలు, భారత సైన్యం పోరాటాలపై రాహుల్ గాంధీ చులకనగా మాట్లాడుతున్నారని దుయబట్టారు. అందుకే రాహుల్ గాంధీకి భారతదేశంలో కంటే పాకిస్తాన్ లోనే ఎక్కువ మంది అభిమానులున్నారని అన్నారు. పాకిస్తాన్ సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ట్రెండింగ్ లో ఉండటమే ఇందుకు నిదర్శమన్నారు.ఇంత భారీ వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా తరలివచ్చిన మీ అందరికీ హ్యాట్సాఫ్. మీ ఉత్సాహం, ఆవేశం, జోష్ చూస్తుంటే సంతోషం పట్టలేకపోతున్నా. నాలో రక్తం ఉరకలేస్తోంది...రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తా. కరీంనగర్ లో ఏక్తా యాత్ర ప్రారంభిస్తే నన్ను హిందూ పిచ్చోడని హేళన చేశారు. ఏక్తా యాత్ర రోజే పోటీ యాత్రలు పెట్టి విచ్ఛిన్నం చేయాలని చూశారు. ఈరోజు బండి సంజయ్ చాలా అదృష్టవంతుడు. తరలివచ్చిన ఈ జనాన్ని చూస్తుంటే ఎందాకైనా పోరాడాలన్పిస్తోంది.గతంలో ఇదే హిందూ ఏక్తా యాత్ర చేస్తుంటే నాకు గుండెపోటు వచ్చింది. పూర్తి స్పృహ కోల్పోయే ముందు నాకు మళ్లీ ఆయుష్షు ఇవ్వాలని అమ్మవారిని వేడుకున్నా. ఎందుకంటే ఇక నా జీవితాన్ని హిందుత్వం, సనాతన ధర్మం కోసమే బతుకుతానని మొక్కిన. అమ్మవారు కరుణించి మళ్లీ నాకు పునర్జన్మనిచ్చింది. అందుకే నా బోనస్ జీవితమంతా కాషాయ జెండా, సనాతన ధర్మం కోసమే. అందుకే పాతబస్తీ వెళ్లి సభ పెట్టి కాషాయ జెండా సత్తా చూపిన.పెహల్గాం ఘటన తరువాత హిందువుల్లో ఐక్యతగా ఉండాలనే ఆలోచన వచ్చింది. మతం పేరు అడిగి బట్టలిప్పి హిందువని తెలిశాకే చంపేశారు. అప్పుడు మోదీ ఏం చేశారో చూశారో తెలుసు కదా?. పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి ఆ ఉగ్రవాదులకు నా అన్న వాళ్లు లేకుండా చేసిన సైన్యం మనది. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేశాం అని అన్నారు.యుద్ధంలో ఎన్ని మన రాఫెల్ విమానాలు ఎన్ని ధ్వంసమయ్యాయో లెక్క చెప్పాలని రాహుల్ గాంధీ మాట్లాడటం సిగ్గుచేటు. మన సైన్య శౌర్య పరాక్రమాలను పొగడాల్సింది పోయి తక్కువ చేసి చూపుతారా?. రాహుల్ గాంధీకి భారత దేశంలో కంటే పాకిస్థాన్ లోనే ఎక్కువ మంది అభిమానులున్నారట. పాకిస్థాన్ సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ట్రెండింగ్ లో ఉండటమే నిదర్శనం అని అన్నారు.ఎన్నాళ్లు బతికామన్నది కాదు.... బతికినన్నాళ్లు ఏం చేశామన్నదే ముఖ్యం. భారత్ ఉఫ్ మని ఊదితే పాకిస్తాన్ ఖతమైపోతది. యుద్ధం ఆగిపోలేదు... పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పోషించినన్నాళ్లు యుద్ధం చేస్తూనే ఉంటాం. తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు. నరేంద్రమోదీ లాంటి మహానుభావుడికి సంఘీభావం తెలపండి. భారత సైన్యానికి బాసటగా నిలవండి. కొంచెం వర్షం పడగానే మనం తడవకుండా దాచుకుంటాం... కానీ సరిహద్దుల్లో మంచు, వాన, ఎండ, చలికి వెరవకుండా పోరాడుతున్న సైనికులకు హ్యాట్సాఫ్ చెబుతున్నా.హిందూ ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న కుహానా లౌకిక వాదులకు వార్నింగ్ ఇవ్వడానికే హిందూ ఏక్తా యాత్ర నిర్వహిస్తున్నాం. గడప లోపలే మన కులం... గడప దాటితే మనమంతా హిందువులం. దీనికి నిదర్శనమే ఏక్తా యాత్ర. భారీ వర్షాన్ని లెక్క చేయకుండా తరలివచ్చిన ప్రజలందరికీ హ్యాట్సాఫ్. ఆపరేషన్ సింధూర్ లో మహిళా సైనికుల చూపిన వీరోచిత పోరాటాలు భేష్. భార్య ముందు భర్తను, పిల్లల ముందు తండ్రిని, తల్లి ముందు కొడుకును పెహల్గాంలో ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపారు. అందుకే పాకిస్తాన్ పై దాడి చేసి నరేంద్రమోదీ భారత్ సైన్యం సత్తాను చాటి చెప్పారు. భారత సైన్యానికి సంఘీభావంగా, నరేంద్రమోదీకి మద్దతుగా హిందూ ఏక్తా యాత్ర ర్యాలీని కొనసాగిద్దాం అని అన్నారు.



## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**



దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం కరీంనగర్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్దగల భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, దళిత మహిళల విద్య, అభివృద్ధి కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఈ వేడుకలు దోహదపడతాయని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎంపికైన జీనియస్ చెస్ క్రీడాకారులు

### క్రీడాకారులను అభినందించిన మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్

**సూర్య కరీంనగర్**



హైదరాబాదులోని లాల్ బహుదూర్ స్టేడియంలో ఈనెల 23 నుండి 25 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగ పోటీలకు ఎంపికైన కరీంనగర్ జీనియస్ చెస్ క్రీడాకారులు (బాలుర విభాగం) ఉమాంగ్ సోనీ, దేవేంద్ర సింగ్, శ్రీ వాస్తవ్ , శ్రీహన్ ( బాలికల విభాగం) శ్రీహంసిని, తాన్వి లను గురువారం రోజున కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయ్ అభినందించారు. ఈ సందర్భంగా జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ ఈనెల 11 గోదావరి ఖనిలో జరిగిన అండర్ 9 చరంగం పోటీలో జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు బాలుర విభాగంలో ఉమాంగ్ సోనీ, దేవేంద్ర సింగ్ శ్రీ వాస్తవ్ , శ్రీహాన్ బాలికల విభాగం మొదటి స్థానం శ్రీ హంసిని రెండవ స్థానం తాన్వి ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి చదరంగా పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 23 నుండి 25 వరకు హైదరాబాదులోని లాల్ బహుదూర్ స్టేడియంలో జరిగే పోటీలలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ కోఆర్డినేటర్ సృజన్, డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనుప్ కుమార్ ,అకాడమీ బాధ్యులు అభిరామ్, రేవిక్ ,అరుణ్ ,నితిన్ ప్రభు, చంద్ర ,శ్రీనిజ ,స్వాతి, వరుణ్ క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి చేయండి

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్లో మున్సిపల్ అధికారులతో జగిత్యాల అభివృద్ధి పనులపై జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనుల పురోగతి పై చర్చించారు, వివిధ కారణాలతో ఆగిపోయిన అభివృద్ధి పనులకు తిరిగి టెండర్లు నిర్వహించాలని,వర్షాకాలం ముందే అభివృద్ధి పనులు జగిత్యాల పట్టణంలో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వర్, పబ్లిక్ హెల్త్ డి ఈ వరుణ్, ఏ ఈ లు శరన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ఆలయ విస్తరణ పనులు

- శృంగేరి పీఠం అనుమతితో ఆలయ అభివృద్ధి పనులు
- 30 రోజులలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి
- పేదల ఆత్మ గౌరవం పెంపొందించేలా సోంతింటి కల సాకారం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి



**సూర్య, వేములవాడ**

వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రణాళికా బద్ధంగా విస్తరణ పనులు చేపడుతున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో రెండో విడత క్రింద 484 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇండ్లు లేని నిరు పేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని అన్నారు. గతంలో అనేకసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని అన్నారు. రాబోయే 4 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 చోప్పున ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మనం ప్రాంతంలో వేయి కోట్ల రూపాయల అభివృద్ధి కోట్లు విడుదల చేస్తామని మోసం చేశారని, నేడు ప్రజా ప్రభుత్వంలో వేములవాడ ఆలయ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.వర్షాకాలం ముగిసిన తర్వాత 3వ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని అన్నారు.గుడి చెరువు లో మురుగు నీరు కల్వకుండా 9 కోట్ల ఖర్చు చేసి నివారణ చర్యలు చేపట్టామని అన్నారు. మూల వాగు శుభ్రం చేస్తున్నామని అన్నారు. వేములవాడ ఆలయ విస్తరణకు పకడ్బందీగా చర్యలు చేపట్టామని, ఆలయం మూసివేస్తామని అపోహలు సృష్టిస్తున్నారని, భక్తులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి నిత్యం స్వామివారికి నిత్యకృత్యం కైకంకర్యాలు జరుగుతాయని అన్నారు.గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం , 200 యూనిట్ల ఉచిత పనులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. గతంలో పాలకులు వేములవాడ ఆలయానికి 100 విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు.వేములవాడ పట్టణ పరిధిలో నేడు పంపిణీ చేసిన 484 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు 30 రోజుల లోగా ప్రారంభించాలని అన్నారు. ఇంటి నిర్మాణంలో పేదలకు పూర్తి సహకారం అందిస్తామని, పెట్టుబడి లేని పేదలకు లక్ష రూపాయలు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు వైస్ చైర్మన్ రాకేష్ సెస్ డైరెక్టర్ ఉమా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాల పై అవగాహన కలిగి ఉండాలి

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వివిధ పథకాల పై మహిళ సంఘాల సభ్యులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వీలుగా ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం క్రింద ప్రతి సంవత్సరం దాదాపు 20 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకుంటూ వివిధ వ్యాపార, వాణిజ్య రంగాల్లో మహిళలు రాణించాలని కలెక్టర్ సూచించారు.మహిళల సంక్షేమం కోసం వివిధ ప్రభుత్వ శాఖలు చేపట్టిన వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు మహిళా సంఘాల సభ్యులకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు పథకాల పై వివరాలతో కూడిన బుక్ లెట్ అందించామని అన్నారు.



మహిళా స్వయం సహాయక సంఘాల రుణాలతో పాటు రాజీవ్ యువ వికాసం, ఎస్సి సబ్ ప్లాన్, కేంద్ర ప్రభుత్వం అందించే పిఎంఈజిపి, పిఎంఎఫ్ఎంఈ వంటి వివిధ పథకాలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక యూనిట్ స్థాపనకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. హార్టికల్చర్, వ్యవసాయ శాఖ లేదా ఇతర వాణిజ్య కార్యకలాపాల రూపకల్పన పై ఎటువంటి సందేహాలు ఉన్నా అధికారులు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన పెంచుకోని, వీటి ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. త్వరలో మండల స్థాయిలో కూడా మహిళా సంఘాలకు ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పిస్తామని అన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, డి డబ్ల్యు ఓ, వేణుగోపాల్, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, డి ఎం %ఉ% హెచ్. ఓ .డా. అన్న ప్రసన్న కుమారి, బీసీ వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ వినోద్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి శోభ..

## -రాజన్న గుడిలో భక్తుల సందడి

**సూర్య, వేములవాడ**

హనుమాన్ జయంతి సందర్భంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. హనుమాన్ మాల ధరించిన భక్తులు స్వామివారిని దర్శించుకొని కొండగట్టుకు బయల్దేరారు. మధ్యాహం వరకు సుమారు 50వేల 569 మంది భక్తజనం దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకున్నారు.





# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ముందస్తు వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాల కారణంగా ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నాలాల్లో పేరుకుపోయిన చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరిన, పాత ఇండ్లు వర్షాలకు నాని కూలిపోయే అవకాశం ఉన్నందున అక్కడ నివసించే వారిని ఖాళీ చేయవలసిందిగా సూచించాలని తెలిపారు. ఐరన్ విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లు ట్రాన్స్ఫార్మర్ల వల్ల జరిగే ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. రోడ్లపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలను పూడ్చాలని రోడ్లు భవనాల శాఖ అధికారులకు సూచించారు. మున్సిపల్ శాఖలోని డిఆర్ఎఫ్ టీం అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపదమిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లను వినియోగించుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉండడంతో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలని, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని అన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలి

## -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## -ఇండియన్ రెడ్ క్రాస్ సేవలు, ఎన్నికలు, సభ్యత్వాల నమోదు తదితర అంశాలపై సమీక్ష

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలని జిల్లా రెడ్ క్రాస్ కమిటీ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఐ.ఆర్.సీ.ఎస్ సేవలు, ఎన్నికల నిర్వహణ ,సభ్యత్వాల నమోదు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అందించిన సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు ఇతర అంశాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ సేవలు అందింస్తున్న సొసైటీ సభ్యులను అభినందించారు .అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ గడువు తేదీ 8.5.2025 నాటికి ముగిసిన నేపథ్యంలో నూతన కమిటీ కోసం ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. వేములవాడ లోని ఏరియా హాస్పిటల్ ఆవరణలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు కోసం స్థలం కేటాయి ంచామని తెలిపారు. భవన నిర్మాణానికి నిధులు దాతల నుంచి సేకరించాలని, ఐఆర్సీఎస్ రాష్ట్ర చైర్మన్ గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లాలని సూచిం చారు. అలాగే నూతన సభ్యత్వాలు చేయించాలని పేర్కొన్నారు. సమావే శంలో జిల్లా రెడ్ క్రాస్ సభ్యులు, ఉపాధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రాయకరరావు వేణు కుమార్. ప్రధాన కార్యదర్శి తాటిపాముల శివప్రసాద్. కోశాధికారి బుడిమె శివప్రసాద్. కమిటీ సభ్యులు సంగీతం శ్రీనివాస్. యెల్ల లక్ష్మీనారాయణ. దేవులపల్లి రాజమల్లు. చిదుర నాగ శంకర్. కమటాల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

## - సుడా నిధులతో భాగ్యరెడ్డి వర్మ కాంస్య విగ్రహం ఏర్పాటుకు హామీ

**సూర్య, కరీంనగర్**

దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం కరీంనగర్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్దగల భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి మాన్యశ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ మరియు సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం, మనకొండూర్ మాజి శాసనసభ్యుడు అరేపల్లి మోహన్ లు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, దళిత మహిళల విద్య, అభివృద్ధి కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి



అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఈ వేడుకలు దోహదపడతాయని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే జయంతిలోగా సుడా నిధులతో భాగ్యరెడ్డివర్మ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అదే విధంగా ఐలాండ్ సుందరీకరణకు నిధులు కేటాయిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. తదనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్,భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షుడు కాడే శంకర్, కార్యనిర్వహణ అధ్యక్షుడు బొగ్గుల మల్లేశం, మాల జేఏసీ నాయకులు, మాన్యశ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు మేడి మహేష్,దండి రవీందర్,దామెర సత్యం జుంజుపల్లి వివేక్, సొడమల్ల సన్నీ ఎడ్వర్డ్, దార స్వరూప, మెడి అంజయ్య, వెన్నం రాజ మల్లయ్య, గంటల రేణుక, గంటల మహేందర్, మద్దెల రాజేందర్,బూర రేణుక, సంబోధిత లత, యనుమల మంజుల తదితరులు పాల్గొన్నారు.




## మొక్కలు నాటడమే కాదు.... సంరక్షించాలి

### - కమిషనర్ సమ్మయ్య

**సూర్య, హుజురాబాద్**

మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాలని, అప్పుడే పర్యావరణం కాపాడబడుతుందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య అన్నారు. గురువారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కేసి క్యాంపు, ఇప్పల నర్సింగాపూర్, దమ్మక్క పేటలలో తెలంగాణ ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక పరిధిలోని మహిళా సంఘాల సభ్యులందరు ఎంపిక చేసిన స్థలములలో వర్షాకాలంలో మొక్కలను నాటి జియో టాగ్ ద్వారా ఇట్టి మొక్కలను తప్పనిసరిగా రెండు సంవత్సరముల వరకు సంరక్షించడంతో పాటుగా వాటిని సక్రమంగా పెరిగే విధంగా మహిళలు బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ జి. సాంబరాజు, కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జె. శ్రీకాంత్, ఎండి. రషీద్, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు, మెప్మా ఏడిఎంసి మల్లీశ్వరి, సిఎల్ఆర్పీ లు రమాదేవి, స్వరూప, ఆర్పీ లు, పలు మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా హనుమాన్ శోభయాత్ర...

### - రామడుగులో బైక్ ర్యాలీతో యువకుల శోభాయాత్ర..

**సూర్య రామడుగు**

పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని రామడుగు మండల కేంద్రంలో గురువారం బైక్ ర్యాలీలతో యువకుల శోభాయాత్రవైభవంగా సాగింది. దారి పొడవునా జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో భక్తులు హోరెత్తించారు. మండల కేంద్రంలోని షాపురం గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వీర హనుమాన్ శోభయాత్ర బైక్ ర్యాలీతో విద్యానగర్ శివాజీ బొమ్మ వద్ద నుండి షాపురం గుడి వద్ద వరకు శోభయాత్ర ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త బృందం వివిధ గ్రామాల నుండి పాల్గొన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### - ఉపాధ్యాయ ఐక్య వేదిక

**సూర్య, వేములవాడ**

ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ ఐక్య వేదిక డిమాండ్ చేశారు. గత 15 రోజుల క్రితం ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలపై ఉన్నతాధికారుల కమిటీ ని ఏర్పాటు చేసి సంఘాల ప్రతినిధుల నుండి సమస్యలు, సలహాలు తీసుకుని ఉన్నతాధికారుల కమిటీ నివేదిక సమర్పించినప్పటికీ రోజులు గడుస్తున్న సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి గారు ఎలాంటి నిర్ణయం ప్రకటించకుండా,సమస్యలు పరిష్కరించకుండా తాత్సారం చేస్తున్నారని,ఉద్యోగుల సహనాన్ని పరీక్షించ వద్దని,వెంటనే పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించి,పెండింగ్ డీ ఏలను మంజూరు చేస్తూ, పిఆర్సి అమలుకు చర్యలు తీసుకోవాలని ఉద్యోగుల ఐక్య వేదిక పక్షాన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు ఏ కిషన్, వి తిరుపతి, కే ముఖేష్, ఎల్ లాక్య , జలేందర్ రెడ్డి, అనిల్ రావు,శ్రీధర్, శ్రీనివాస చారి,శ్రీనివాస్, లింగయ్య,రామస్వామి, శంకర్,కుమార్,సంజీవ్,విష్ణు ప్రసాద్,రవి,దేవరాజు పాల్గొన్నారు.




## బోధన నైపుణ్యాలను పెంపొందించుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలి

### - మండల విద్యాధికారి వి వినయ్ కుమార్

**సూర్య, వేములవాడ**



వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో చందుర్తి మండల విద్యాధికారి వి వినయ్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడు ఎల్లప్పుడూ నిరంతర విద్యార్థి గా ఉన్నప్పుడే వినూత్న బోధనకు అవకాశం ఉంటుందని, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తమ బోధన నైపుణ్యాలను పెంపొందించు కునేందుకు ఈ 5 రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలియజేశారు.రుద్రంగి మండల విద్యాధికారి రామకృష్ణ మాట్లాడుతూ శిక్షణలో బాగంగా ఆంగ్ల భాషలో మెళకువలను, నైపుణ్యాలను నేర్చుకుని పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలని,అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు,చందుర్తి,రుద్రంగి మండలాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## కమాన్ పూర్ నుండి సరస్వతీ అంతర్వాహిని పుష్కరాలకు భారీగా ప్రజలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రం నుంచి కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతీ అంతర్వాహిని నది పుష్కరాలకు ప్రజలు బయలుదేరారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వం లో ఎటువంటి ఆటంకాలు లేకుండా సరస్వతీ అంతర్వాహిని నది పుష్కరాలు జరుగుతున్నాయని తెలిపారు.

## నేడు కేడీసీసీ బ్యాంక్ నూతన భవన ప్రారంభోత్సవం

**సూర్య- సుల్తానాబాద్**




పట్టణంలోని వివేకానంద విగ్రహం సమీపంలో నూతనంగా నిర్మితమైన కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ స్వంత భవనాన్ని నాఫ్కాబ్ కొండూరి రవీందర్ రావు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు లచే నేడు ఉదయం 10 గం.లకు ప్రారంభోత్సవం జరుపబడుతుందని సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక, మండల, జిల్లా, ప్రజా ప్రతినిధులు, సింగిల్ విండో డైరెక్టర్లు, బ్యాంక్ ఖాతాదారులు, రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కేడిసిసి బ్యాంక్ మేనేజర్ శశిధర్ రావు కోరారు.

## నర్సింగాపూర్ శ్రీ భక్తాంజనేయ స్వామి నూతన కమిటి ఎన్నిక

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి నూతన కమిటిని ఏకగ్రీవంగా గురువారం ఎన్నికయ్యారు. గౌరవ సభ్యులుగా సింగిరెడ్డి మోహన్ రెడ్డి, పత్తి దేవేందర్ రెడ్డి, ఆలయ అర్చకులు రవీందర్ శర్మ, ఆంజనేయస్వామి అధ్యక్షులు చింతల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోడేటి శ్రీనివాస్, కమిటి సభ్యులు పోతరవేన చంద్రమౌళి, గంగాడి మహేందర్ రెడ్డి, పోతారవేన శ్రీనివాస్, బూత్కూరి కుమార్, కర్ర రవీందర్ రెడ్డి, వంగ రమేష్, దాసరపు గురువయ్య, రాచర్ల శివ, గిరవేన రవీందర్, గొట్టుముక్కల వీరారెడ్డి లను గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధి కొరకు తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తానని, అలాగే గ్రామ ప్రజలు తనకు తోడు ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ విధులలోకి పాత సిబ్బంది పునరాగమనం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కోలన్ లోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పలువురు సిబ్బందిని తిరిగి పాత సిబ్బందిని విధులలోకి తీసుకున్నారు. మార్చి-01 వ తేదీన యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ డాక్టర్ కిషన్ కుమార్ రెడ్డి సెంటినరీ కాలనీ కళాశాలకు రాగా గతంలో తొలగించిన వారిని తిరిగి విధులలోకి తీసుకోవాలని వినతి పత్రం అందచేశారు. 2014వ సంవత్సరం లో ఈ కళాశాలలో పలువురు సిబ్బందిని తొలగించారు. 2017 వ సంవత్సరం యూనివర్సిటీ ఆర్డర్ ప్రకారం 123 అవుట్ సోర్సింగ్ పోస్టులు ఉండగా, 18 ఖాళీగా ఉన్నాయి. ఇందులో 16 మందిని విదులలోకి తీసుకున్నారు. 44 సెక్యూరిటీ పోస్టులు ఉండగా, 10 ఖాళీగా ఉండగా నలుగురిని తీసుకున్నారు.

## చౌడలమ్మ కళ్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం బావుసాయిపేటలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చౌడలమ్మ కళ్యాణ మహోత్సవంలో గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చు కాయల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్ అజీమ్ పాషా,మాజీ జడ్పీటీసీ గొట్టే రుక్మిణి,నాయకులు నందు గౌడ్, నాలుక సత్యం,పల్లె రవీందర్ రెడ్డి, సురేందర్, యాదవ కులసంఘం నాయకులు,,తదితరులు పాల్గొన్నారు.



# జాతి పునర్నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనది....

## - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య..

**సూర్య రామడుగు**

రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు వేసవి సెలవులలో అందిస్తున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని రామడుగు మండల ఉపాధ్యాయులకు కరీంనగర్లోని సాధన హైస్కూల్లో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని గురువారం స్థానిక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య సందర్శించారు ఈ సందర్భంగా అనంతరం ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో వారికి గుణాత్మక విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనది మంచి బోధనా పద్ధతులను పాటిస్తూ విద్యార్థులలో మంచి అభ్యసనా ఫలితాలను సాధించి భవిష్యత్తులో ఉజ్వల భవిష్యత్తును పొందే విధంగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉందన్నారు..ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తూ సమాజంలో గుర్తింపును తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచి ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తేవాలని కోరారు. జాతి పునర్ వైభవం పునర్నిర్మాణం అనే బృహత్తర కార్యక్రమాన్ని మన దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీనాయకత్వంలోని కేంద్రప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 ద్వారా మన దేశ నిజమైన జాతి వీరుల స్వాతంత్ర సమరయోధుల చరిత్రను ప్రజలకు




తెలియచేసి దేశ యువతలో దేశభక్తిని స్వాభిమానాన్ని పెంపొందించి ఈ దేశ మహోన్నత సంస్కృతి వారసత్వాన్ని ,దేశం పట్ల ప్రేమ, భక్తి, జాతి పట్ల అంకితభావం దేశం కోసం త్యాగం చేసే సద్గుణాలు కలిగిన యువతను తయారు చేయడానికి బడ్జెట్లో విరివిగా నిధులు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఉపాధ్యాయులు తమ బోధనతో తరగతి గదులలో విద్యార్థులను తీర్చిదిద్దడంలో వారి సర్వతోముఖాభివృద్ధికి నిర్వహించే పాత్ర అందించే సహకారం కీలకమని దేశభక్తి జాతీయ భావందేశ సంస్కృతి పట్ల అవగాహన గౌరవం కలిగిన ఉత్తమ పౌరులను జాతికి అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర, కృషి కీలకమని అనితరసాధ్య మైనదనిపేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు మూలాధారమైన ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని ఉపాధ్యాయుల సమస్యల పట్ల త్వరితగతిన సానుకూలంగా స్పందించి గత 2 సంవత్సరాలుగా పెండింగులోనున్న తదితర బిల్లులను వెంటనే చెల్లించాలని ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగులోనున్న 5 %ణూ% లను వెంటనే విడుదల చేయాలని పిఆర్సి త్వరితగతిన తెప్పించుకొని అమలు చేయాలని 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని ఉపాధ్యాయులకు అన్ని స్థాయిలలో పదోన్నతులు కల్పించి ఖాళీలను పూరించి విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని కీలక విషయాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం జరగకుండా విద్యాశాఖకు మంత్రిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎస్ జి టి లకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో రామడుగు మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్ మండలానికి చెందిన రిసోర్స్ పర్సన్స్ తపస్ జిల్లా అధ్యక్షులు కట్ట రాజేశ్వర్ ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతి రావు, సాధన విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ రావు వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు విజేందర్ రెడ్డి పిన్నింటి తిరుపతిరావు మండల ప్రేమ్చంద్రారెడ్డి ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# సరస్వతీ పుత్రికకు ఆర్థిక సహాయం అందించరూ?..

## - పేదరికంతో చదువు ఆగిపోవడమేనా

**సూర్య రామడుగు**

కడు పేదరికంలో ఉండి కూడా ఎంతో కష్టపడి తల్లిదండ్రుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి తను అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్న పట్టుదల ఉన్నప్పటికీ ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో ఆ చదువుల తల్లి చదువు మధ్యలోనే ఆగి పోవాల్సిన పరిస్థితి ఎదురైంది .వివరాల్లోకి వెళితే రామడుగు మండలం షానగర్ గ్రామానికి చెందిన కొట్టే కవిత మురళి మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన కొట్టే ఆకర్షవర్ధిని చిన్నప్పటి నుండి మొదటి ర్యాంకులో రాణిస్తుంది..ఇంటర్ పూర్తి చేసుకున్న ఆకర్షవర్ధిని ఎలాంటి శిక్షణ లేకుండా ఇంట్లో కూర్చుని చదువుకొని ఎంసెట్లో 34 వేల ర్యాంకు సాధించింది.. ఒకవైపు కుటుంబం కడు పేదరికంలో ఉన్నప్పటికీ మరోవైపు శిక్షణకు కూడా పెట్టే ఆర్థిక స్తోమత లేకుండా తల్లిదండ్రులు ఉన్నారు. ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఎలాంటి శిక్షణ లేకుండా ఎంసెట్లో 34 వేల ర్యాంకు సాధించింది.కానీ ఇప్పుడు ఆమెలో తను డాక్టరేట్ గా ఒక స్థాయిలో నిలబడాలని కోరిక ఉన్నప్పటికీ తన కోరిక నెరవేరుతుందో లేదోనని ఆందోళన చెందుతుంది.. మెడికల్ కళాశాలలో సీటు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ కళాశాలలో చేరేందుకు ప్రభుత్వ నిర్ణయించిన సాధారణ ఫీజు కూడా చెల్లించని పరిస్థితి తల్లిదండ్రులది.. కనీసం డిగ్రీ చదువుకుందాం అంటే కూడా ఖర్చులకు లేని పరిస్థితి ఆ కుటుంబంలో దైన్య పరిస్థితి ఉంది.తల్లిదండ్రుల్లో తన బిడ్డ ఎదగాలని కోరిక ఒకవైపు చేతిలో చిల్లి గవ్వలేక ఏమి చేయలేని దుస్థితిలో మరోవైపు తల్లి బీడీలు చుడితేనే పూట గడిచే పరిస్థితి అలాంటప్పుడు చదువుల తల్లికి వచ్చిన ర్యాంకుతో చదువు కొనసాగించాలంటే మనసున్న మారాజులు ఆర్థిక సహాయం చేస్తేనే చదువుల తల్లి ముందుకు వెళుతుంది. లేదంటే చదువుల తల్లి చదువు ఆగిపోవాల్సిందే.. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి చదువుల తల్లిని ఆదుకోవాలని ఆకర్షవర్ధిని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.



### ఆరెకరాల పొలం వరద కాలువలో పోయింది.

### - తండ్రి కొట్టే మురళి..

ఆకర్షవర్ధిని తండ్రి కొట్టే మురళి ఒకప్పుడు ఆరు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నప్పటికీ 2005 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో వరద కాలువలో తన ఆరెకరాల భూమిని కేవలం ఎకరానికి 1.50 లక్షల రూపాయలకే భూసేకరణలో కోల్పోయారు. మిగిలిన నాలుగు గుంటల స్థలంలో రేకుల షెడ్డు వేసుకొని జీవిస్తున్న గ్రామంలో మళ్లీ ప్రత్యేక తెలంగాణ ప్రభుత్వంలో అదనపు టీఎంసీ పేరుతో ఉన్న ఆ నాలుగు గుంటల భూమితో పాటు రేకుల షెడ్డును కూడా కోల్పోయారు. ఇక తనకు నిల్వ నీడలేని పరిస్థితి ఒకవైపు అయితే తన కూతురు పై చదువులను కొనసాగించడం ఎలా అని తపన మరోవైపు మొదలైంది. ఈ సందర్భంగా తండ్రి కొట్టే మురళి మాట్లాడుతూ తన కూతురు ఆకర్షవర్ధని ఉన్నత చదువులకై మనసున్న మారాజులు ఆదుకొని తన కూతురుకు జీవితాన్ని ఇవ్వాలని వేడుకుంటున్నారు.

# కాంట్రాక్టర్ అలసత్వంతో రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**సూర్య, వీణవంక:**

రోడ్డు కాంట్రాక్టర్ అలసత్వంతో వాహనదారునికి తీవ్ర గాయాలైన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం..... వీణవంక - జమ్మికుంట ప్రధాన రహదారి రోడ్డు పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ రోడ్డుకు అడ్డంగా తాటి చెట్టును పెట్టడంతో రాత్రి వేళలో రోడ్డు కనిపించక వీణవంక మండలం లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన వంగల సమ్మిరెడ్డి అనే రైతు తాడిచెట్టును ఢీకొట్టుకున్నాడు. అతనికి తీవ్ర గాయాలు కాగా 108కు సమాచారం అందజేయడంతో అతన్ని జమ్మికుంట ఆసుపత్రికి తరలించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని, అలసత్వం విడనాడి ఇప్పటికైనా సూచికలను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.



# శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్య అధికారి

**సూర్యవీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో జరపీడుతుల ఉచిత వైద్య శిబిరం ను జిల్లా వైద్య అధికారి రజిత ఆకస్మికంగా సందర్శించినారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి రజిత మాట్లాడుతూ.. మండల వైద్యాధికారి సారియా అంజు ఉచిత వైద్య శిబిరంలో అనుమానిత జరపీడుతులను 72 మందికి పరీక్షలు నిర్వహించి 51 మంది కి రక్త నమూనాలు సేకరించడం, మందులు పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటి లోపల ఐఆర్ఎస్ స్ప్రే చేయించడం, ఇంటి ఆవరణలో తొట్టిలో టైర్లలో కూలర్లలో నీటి నిల్వలు లేకుండా ప్రతి మంగళవారం శుక్రవారం డ్రై డే పాటించి దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించినామని, ప్రస్తుతం కంచర్ల గ్రామంలో జ్వరాలు తగుముఖం పట్టినాయని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సారియా అంజు, లింగం, మోహన్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేత్రదానం సర్టిఫికెట్ అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**




లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ కమాన్పూర్ మరియు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన రాజిరెడ్డి కుటుంబానికి నేత్రదానం సర్టిఫికెట్ అందచేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ఇనగంటి భాస్కరరావు, నూక రమేష్, ఎక్కేటి అనంతరెడ్డి, బక్కి రెడ్డి, విజేందర్ రెడ్డి, మేడలోని రాజమౌళి, మహేందర్ రెడ్డి, ఆకుల రాజబాబు, పురుషోత్తం రెడ్డి, రాజిరెడ్డి, కళాకారులు రవి వర్మ, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి వేడుకలు..

## - మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి పురస్కరించుకొని జై తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం హాజరై మాట్లాడారు. భాగ్యరెడ్డి ఆశయాలను కొనసాగించాలని, హైదరాబాదులో 26 దళిత బాలికల పాఠశాలను స్థాపించి వారి అభ్యున్నతికి పునాదులు వేశారని కొని యాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేంద్ర ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏగదండి స్వామి నర్మాల మాజి సర్పంచి ఏడబోయిన రాజు మాల మహానాడు మండల అధ్యక్షుడు లక్కం బాబు జిల్లా నాయకులు భారత ధనరాజు దోశల రామచంద్రం బంటు శంకర్ దోశల శంకర్ తోడేటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ ఆలయాలను సందర్శించిన జువ్వాడి

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

హనుమాన్ జయంతి సందర్భంగా కోరుట్ల నియోజకవర్గం లోని పలు ఆంజనేయస్వామి ఆలయాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు మెట్టుపల్లి మండలం సంస్థాన్ బండలింగాపూర్ లోని గండి హనుమాన్ ఆలయం తో పాటు కోరుట్ల పట్టణం మండలం లోని పైడిమడుగు ఆంజనేయస్వామి ఆలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో కృష్ణారావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కొంతం రాజం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి రామానుజం స్వామి రాజేశ్వర్ మర్రిపెల్లి జనార్దన్ ఆశిరెడ్డి రాజేశం కాశిరెడ్డి సత్తిరెడ్డి తదితరులు ఉన్నారు



# హెచ్ టి సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థకు శ్రీకారం

### - కరీంనగర్.సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ రమేష్ బాబు

**సూర్య కరీంనగర్ టౌన్**

వినియోగదారుల హెచ్ టి. 11 కెవి , 33 కెవి ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థను ప్రవేశపెట్టామని కరీంనగర్.సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ రమేష్ బాబు తెలిపారు . హెచ్ టి. 1 1 కెవి , 33 కెవి, ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరుకు మరింత సరళీకృతం చేయడానికి హెచ్ టి మానిటర్ సెల్ ను సర్కిల్ ఆఫీస్, కార్పొరేట్ ఆఫీస్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . ఇందులో భాగంగా 11 కెవి వోల్టేజి దరఖాస్తులను సర్కిల్ ఆఫీస్ ఏ.డి. ఈ కమర్షియల్ అధికారి మానిటర్ చేస్తారని, అలాగే 33 కెవి వోల్టేజి, ఆపై వోల్టేజి దరఖాస్తులను ఏ.డి. ఈ కమర్షియల్ కార్పొరేట్ ఆఫీస్ అధికారి మానిటర్ చేస్తారన్నారు . ఈ సింగిల్ విండో కొత్త విధానం వలన మొదట వినియోగదారులు టీజీఎన్పిడిసిఎల్ పోర్టల్‌లో అవసరమైన పత్రాలతో HT దరఖాస్తులు( టీజీ ఐపాస్ లో నమోదు కానటువంటివి) నమోదు చేసుకున్న తర్వాత కొత్త అప్లికేషన్ నంబర్ (UID) ఉత్పన్నమవుతుంది . అలా వచ్చిన కొత్త దరఖాస్తులు టీజీఎన్పిడిసిఎల్ సంబంధిత సర్కిల్‌లలో డాష్ బోర్డులో కనిపిస్తుంది. ప్రతిరోజూ ఏడిఈ/కమర్షియల్‌లు అధికారులు డాష్ బోర్డుని మానిటర్ చేస్తూ ఉంటారు..దరఖాస్తు నమోదు చేసుకున్న తర్వాత 11కెవి , 33 కెవి ఆ పై వోల్టేజి దరఖాస్తులు సంబంధిత అధికారులకు ఎస్టిమేట్ల కొరకు పంపించబడుతుందని , ఏడిఈ/కమర్షియల్ సర్కిల్ ఆఫీస్ ఫీల్డ్ స్టాఫ్ ఫీజిబిలిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కోసం లొకేషన్‌ను సందర్శిస్తారు. 33 కెవి మరియు ఆ పై వోల్టేజి ఎస్టిమేట్లను కార్పొరేట్ ఆఫీస్ అధికారులు అనుమతులు ఇస్తారు. ఇక 33 ఆ పై వోల్టేజి దరఖాస్తులు అయితే, ఆన్‌లైన్‌లో సంబంధిత సిఈ/కమర్షియల్ RAC/TGTRANSCO కి ఫీజిబిలిటీ కోసం పంపించబడుతుంది . 11కెవి వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి ఫీజిబిలిటీ



ఉంటె రెండు రోజుల్లో అప్‌లోడ్ చేయబడుతుంది. వివిధ కారణాల వల్ల సాధ్యపడకపోతే, 2 రోజులలోపు రిమార్క్‌లు వినియోగదారునికి SMS రూపేణా పంపబడుతుంది. అలాగే 33 కెవి, ఆపై వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి వాటికీ కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు పొందుపరచిన సమయానుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు . సింగిల్ విండో వ్యవస్థ వలన త్వరిత గతిన సర్వీసులు మంజూరు అవుతాయని, ప్రతి సారి ఆఫీసులకు రాకుండా ట్రాక్ చేసుకునే సౌకర్యం ఉందని అన్నారు . దీని వలన అత్యంత పారదర్శకత పెరుగుతుందని, వినియోగదారులు దరఖాస్తుల స్థితి గతులను ఎప్పటి కప్పుడు %వామీ% రూపేణా సమాచారం పంపబడుతుందని వివరించారు .



### ఇందిరా మహిళా శక్తి బజారు లో సింగరేణి సేవా సమితి స్టాల్‌ను

## సందర్శించిన ప్రపంచ సుందరీమణులు

### - సేవా సమితి ఉత్పత్తులపై ప్రశంసలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రపంచ అందాల పోటీల నేపథ్యంలో గురువారం హైదరాబాద్ లోని శిల్పారామాన్ని సందర్శించిన అనంతరం ప్రపంచ సుందరీమణులు పక్కనే ఉన్న ఇందిరా మహిళా శక్తి బజారును సందర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి స్వయం ఉత్పత్తిదారుల వస్తు విక్రయశాలను కూడా వారు సందర్శించారు. వివిధ ఏరియాల నుంచి సింగరేణి సేవా సమితిలో శిక్షణ పొందిన మహిళలు తయారుచేసి విక్రయశాలలో ఉంచిన బ్యాగులు, చేతి పర్సులు, మగ్గం వర్క్ చేసిన దుస్తులను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విక్రయశాలలో ఉన్న స్వయం ఉత్పత్తి యూనిట్ల మహిళలతో ముచ్చటించి సెల్ఫీలు దిగారు. వివిధ ఉత్పత్తుల తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు చక్కగా ఉన్నాయి అంటూ ప్రశంసలు కురిపించారు. ప్రపంచ స్థాయి సుందరీమణుల నుంచి ప్రశంసలు అందుకోవడం మాకు గర్వకారణమని సమితి సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తమకు సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ ఇప్పించి స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించిన సింగరేణి యాజమాన్యానికి, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి స్టాల్ ఏర్పాటుకు అవకాశం కల్పించిన సీఎండీ నేనావత్ బలరాం నాయక్ కు స్టాల్ లో ఉన్న సేవా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మారుమూల ప్రాంతంలో ఉన్న తమకు హైదరాబాద్ లో స్టాల్ తో పాటు వసతి , రవాణా సదుపాయాన్ని కల్పించడమే కాకుండా ప్రపంచ సుందరీమణులను ఇక్కడికి తీసుకొచ్చి తమ ఉత్పత్తులకు ప్రచారం కల్పించిన సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## సింగరేణిలో పలువురు ఐటీ ఉన్నతాధికారులు బదిలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే ఇద్దరు ఐటీ ఉన్నతాధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేట్ లో పనిచేస్తున్న జిఎం జి.రామ్ కుమార్ రావు ను డైరెక్టర్(ఆపరేషన్స్) కార్యాలయానికి, కార్పొరేట్ లో పనిచేస్తున్న డిజిఎం పి.హరి శంకర్ రావు ను డైరెక్టర్(ఆపరేషన్స్) కార్యాలయానికి బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేశారు.

## రేపాక లో వర్ష బీభత్సానికి కూలిన పురాతన ఆలయం

**సూర్య. ఇల్లంతకుంట.**



ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్ష బీభత్సానికి గురువారం పురాతన శ్రీ నర్సింహాస్వామి ఆలయ పై కప్పు కూలింది. ఆలయం లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. రేపాక మాజీ ఎంపిటిసి కథ సుమలత మల్లేశం, మాజీ సర్పంచ్ తోట మధు లు తెలిపారు. పురాతన ఆలయాలపై ప్రభుత్వం దృష్టి సారించి మరమ్మత్తు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో అమిత్ కుమార్ జన్మదిన వేడుకలు..

**సూర్య బోయినపల్లి..**



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెన్నాడీ అమిత్ కుమార్ జన్మదినం సందర్భంగా బోయినపల్లి మండల కేంద్రంలోనీ పార్టీ ఆఫీస్ ఆవరణలో మాజీ ఎంపీ సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో మొక్కలు నాటి కేక్ కటింగ్ చేసి స్వీట్ల పంపిణీ చేశారు .బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుంటీ శంకర్, మాజీ సర్పంచ్ చిందం రమేష్,కమల్ గౌడ్, హైమద్ హుస్సేన్, గుర్రం జగన్ ,నల్ల సతీష్ జేరిపోతుల నాగరాజు, బోయినీ రాజు,బొజ్జ ప్రభాకర్, దూస మధు,పోత్తిరి, రాజేంద్రప్రసాద్, అజయ్, వెంకటేష్,అభి,నితిన్, ఏడపెల్లి శ్రీరాములు చౌదరి శ్రీధర్ పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలి

### - ద్విచక్ర వాహనం కు కారు ఢీకొని వ్యక్తి మృతి

**సూర్య- పెద్దపల్లి రూరల్**



నిర్లక్ష్యంగా కారు నడుపుతూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ను ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని రంగాపూర్ రాజీవ్ రహదారిపై బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాఘవపూర్ గ్రామానికి చెందిన ఏనుగుల జగన్ (25) రాఘవపురం నుండి లంకకేసారం గ్రామం కు బీరన్న పట్నాల కోసం వెళ్తుండగా మార్గమధ్యంలో సంఘటన జరిగింది. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. జగన్ కు భార్య నిఖిత తో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుని తండ్రి ఏనుగుల కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బసంత్ నగర్ ఎస్సై స్వామి తెలిపారు.

## వర్షంకు తడిసిన వరి ధాన్యం

**సూర్య, వేములవాడ:**



రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. పలు మండలాలలో భారీ వర్షం కురియడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసి ముద్దయింది.మార్కెట్ యార్డులలో ధాన్యంపై టార్ పాలిన్ కవర్లు కప్పగా, బయట కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసింది.జిల్లాలో వరుసగా కురుస్తున్న వర్షాలతో ధాన్యం తడిసిపోయి మొలకలు రావడం రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య గంగాధర**

గంగాధర మండలం ఇస్తారుపల్లి గ్రామానికి చెందిన కళ్లెం నారాయణ ఈ రోజు అనారోగ్యం తో చనిపోగా మృతుని కుటుంబ సభ్యులను చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పరామర్శించారు. ఈయన వెంట మాజీ సర్పంచ్ లు నజీర్, మడ్లపల్లి గంగాధర్ ఉన్నారు.

## దత్తోజిపేటలో ఘనంగా సీతారాములకళ్యాణం

### - విశేషంగా హాజరైన భక్తులు..

**సూర్య రామడుగు**



పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని రామడుగు మండలం దత్తోజిపేట గ్రామంలో విష్ణుమాచారిలు సమక్షంలో శ్రీ సీతారాముల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది..గంట్ల వెంకట్ రెడ్డి సీతారాముల కళ్యాణం ను ఘనంగా నిర్వహించారు. గంట్ల రవీందర్ రెడ్డి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోగంట్ల గోవింద రెడ్డి గోపు విక్రమ్ రెడ్డిగంట్ల మాధవ రెడ్డి గంట్ల శ్రీనివాస రెడ్డి నాగవెల్లి మునేధర్ రేగుల రమేష్ పొన్నం మల్లేశం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఆసుపత్రి సూపరిండెంట్ గా డాక్టర్ నారాయణ రెడ్డి

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ గా అదే ఆసుపత్రిలో ఏవోగా పనిచేస్తున్న డాక్టర్ ఎన్ నారాయణరెడ్డి, ఆర్ఎన్ఓ గా డాక్టర్ రమేష్ బాబులను ని యమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ గా పనిచేస్తున్న డాక్టర్ రాజేందర్ రెడ్డిని హైదరాబాదులో వైద్య విధాన పరిషత్ లో రిపోర్టు చేయాలని, ఆర్ ఎం ఓ గా పనిచేస్తున్న డాక్టర్ సుధాకర్ రావును సస్పెండ్ చేశారు. కాగా గురువారం డాక్టర్ నారాయణరెడ్డి సూప్ ఆస్పత్రి సూపరిండెంట్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## బిటిఆర్ వ్యవస్థాపకుడు బెంద్రంకు గౌడ సంఘం సన్మానం

**సూర్య.ఇల్లంతకుంట**

బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సామాజిక సేవకుడు బెంద్రం తిరుపతిరెడ్డిని ఇల్లంతకుంట గ్రామ గౌడ సంఘం, అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు కలిసి సంఘ భవనం లో శాలువకప్పి పుష్పగుచాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు కొయ్యడ రాజయ్య మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా గ్రామ దేవతల ఆలయాల అభివృద్ధికి, నిరుపేద కుటుంబాల నేటికీ 506 యువతీ వివాహాలకు రూ. 10 వేల విలువ గల టేకు మంచాలను వితరణ గా అందజేయడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి కార్యక్రకమాలు మరెన్నో చేపట్టి ప్రజా సంక్షేమానికి పాటు పడేలా వుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ ఉపాధ్యక్షుడు అంతటి రమేష్,కొయ్యాడ భాస్కర్,బండారి శ్రీనివాస్,అంతటి శ్రీకాంత్, బండారి రాజు, అంతటి శ్రీనివాస్, అంతటి రాజయ్య, అంతటి బాలయ్య, బండారి సత్తయ్య,ముంజ భాస్కర్ గౌడ్, అంతటి సత్యం, అంతటి పరుశురాం, బండారి పరుశురాం, సుధగోని నాగేంద్రం, అంతటి బాలయ్య, సారా రమేష్, గైని మల్లేశం,దుబాయ్ శీను తదితరులు పాల్గొన్నారు.



# మంచి చేయాలనే సంకల్పం.... మానవ అభివృద్ధికి తోడ్పడుతుంది

## - మానవ వికాసం... లక్ష్యంతో వికాస తరంగిణి - త్రిదండి చిన్న జీయర్ స్వామి

**సూర్య, హుజురాబాద్**

సమాజానికి మంచి చేయాలనే సంకల్పం నేటి మనుషుల్లో పెంపొందించడానికి వికాస తరంగిణి కృషి చేస్తుందని, వారి సంకల్పమే మానవ అభివృద్ధికి తోడ్పడుతుందని త్రిదండి శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి అన్నారు. గురువారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ధ్వజస్తంభ ఉత్సవ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. యాగశాలలో ఆయన హోమం నిర్వహించి ధ్వజస్తంభానికి పూజలు చేశారు. అనంతరం భక్తులతో ఆయన మాట్లాడుతూ.... నేటి విద్య యాంత్రికంగా ఉంటుందని, అలాంటి విద్య వల్ల యంత్రాలాంటి మనుషులే తయారవుతున్నారు కానీ... మనసున్న మనుషులు తగ్గిపోతున్నారని అన్నారు. అలాంటి మనసున్న మనుషులను తయారు చేయడానికి వికాస తరంగిణి పిల్లల నుండే మంచి భావాలను, మంచి ఆలోచనలను పెంపొందించే అనేక కార్యక్రమాలను రూపొందిస్తుందని అన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, మంచి భావాలున్న బాలులను తయారు చేసే ఉత్కృష్ట కార్యక్రమాన్ని వికాస తరంగిణి చేపట్టిందని అన్నారు. మనిషికి వికాసం ఏ విధంగానో సమాజానికి వికాసం అవసరమని, అలాంటి వికాసం కలిగిన సమాజ నిర్మాతలు ప్రతి ఒక్కరూ కావాలని ఆయన అభిలాషించారు. సమాజంలో, కుటుంబంలో మహిళల పాత్ర ఎంతో ఉన్నతమైనదని, ఉత్కృష్టమైనదని, అలాంటి మహిళలకు ఉన్నతమైన స్థానాన్ని ప్రతి ఒక్కరు అందించాలని, అలాంటి అభిప్రాయాలను పెంచాలని అన్నారు.



సమాజ పురోభివృద్ధికి మంచి ఆరోగ్యవంతులైన బాలలు ఎలా అవసరమో, మహిళలకు మరింత గౌరవాన్ని ఇచ్చే సంస్కారవంతమైన ప్రజలు అంతే అవసరమని ఆయన అన్నారు. పిల్లలకు సంస్కారం తెలపడం ద్వారా మంచి సమాజం లభిస్తే, మహిళలకు గౌరవం అందించే సమాజం ఉత్కృష్టమైనదని, అది భారతావనిలోనే సాధ్యమని అన్నారు. అదిలాబాద్ జిల్లాలో ఆల్లంపల్లి గ్రామంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఒక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ పాఠశాలలో ఉన్నతమైన విద్యను అందించడం వల్ల ఆ చుట్టుపక్కల గూడాలన్ని మార్పు చెందాయని అన్నారు. హుజురాబాద్ లో వికాస తరంగిణి ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన ఈ ప్రాంత మేధావులు, విద్యావంతులు అభినందనీయులని అన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లలను తయారు చేయడం కోసం, ఎలాంటి వ్యాధులు సంక్రమించని మహిళల కోసం వికాస తరంగిణి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. వికాస తరంగిణి సమాజ వికాసం కోసం పనిచేస్తుందని, ఆ సమాజ మార్పు కోసం ఉన్నత భావాలు కలిగిన మంచి యువతి, యువకులు, మహిళలు, పెద్దలు ముందుకు రావాలని ఆయన సూచించారు. వికాస తరంగిణి ఆధ్వర్యంలో లక్షలాదిమంది మహిళలకు ఆరోగ్య పరిరక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి వారి ఆరోగ్య రక్షణకు బాటలు వేసినట్లు ఆయన తెలిపారు. పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెంచడం కోసం ఆయుర్వేదం ద్వారా ఒక మందును తయారు చేసినట్లు, వాటిని పిల్లలకు అందించే లక్ష్యంతో ముందుకెళు న్నట్లు ఆయన తెలిపారు. హుజురాబాద్ ప్రాంతంలోని ప్రజలు మంచి భావాలు కలిగిన వారని, అందుకే హనుమంతుని జయంతి రోజున ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం పెట్టుకోవడం ప్రజల అభిమానాన్ని, భక్తి భావాన్ని చూసే అవకాశం తనకు రావడం నిజంగా సంతోషదాయకమని అన్నారు. వికాస తరంగిణి ఆధ్వర్యంలో అనేక సమాజ ఉపయోగకరమైన కార్యక్రమాలు చేపట్టి సమాజ మార్పును కోరుకుంటే అలాంటి మంచి కార్యక్రమం నిర్వహిస్తుంటే తాను తప్పనిసరిగా మరొకసారి వస్తానని ఆయన అన్నారు. అంతకుముందు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... స్వామి వారి ఆశీస్సులతో తాను ఉన్నత పదవులు పొందానని, ఆయన దీవెనల తోనే ముందుకు సాగుతున్నానని అన్నారు. ఆయన చూపిన మార్గంలో తాను నడుచుకుంటానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సతీమణి, న్యాయమూర్తి సంధ్యారాణి, వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాధాకృష్ణ, ఆలయ చైర్మన్ క్యాస చక్రధర్, పుల్లూరి ప్రభాకర్ రావు, వర్దినేని రవీందర్ రావు, గందె శ్రీనివాస్, శ్రీధరాచార్యులు, నిఖిలాచార్యులు, ఆలయ కమిటి సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**



పవనసుత హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని శివాలయం, హనుమాన్ ఆలయం, పెరిగిద్ద ఆంజనేయస్వామి ఆలయం. శాస్త్రీనగర్ హనుమాన్ దేవాలయంలలో భక్తులు ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని శివాలయాలలో అర్చకులు వల్లకొండ మహేష్, హనుమాన్ ఆలయంలో అర్చకులు వల్లకొండ రమేష్ మంత్రోచ్చారణలతో గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, నవగ్రహ మండప ఆరాధన అనంతరం ఆంజనేయ స్వామికి విశేష పంచామృత అభిషేకం, చందన దారాణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెరిగిద్ద శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో హోమం నిర్వహించారు. పలు ఆలయాల్లో భక్తులకు అన్నదానం చేశారు.

# గ్రీన్ ఇండియా హరిత సేనలో మొక్కలు నాటిన విలసాగర్ వెంకటేష్ లత

**సూర్య బోయినపల్లి..**



రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన కార్యక్రమంలో పాల్గొన్న బోయి నిపల్లి మండలం తడగొండ గ్రామంలోని వారి ఇంటి ఆవరణలో కుటుంబ సభ్యులతో కలిసిమొక్కలు నాటిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు విలసాగర్ వెంకటేష్ లత .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మాజీ ఎంపీ సంతోష్ కుమార్ గారు చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన అద్భుతముగా ముందుకు సాగుతుందని పెళ్లి రోజు పురస్కరించుకొని మొక్కలు నాటడం సంతోషంగా ఉందని మాకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్, కుటుంబ సభ్యులు విలసాగర్ రాహుల్, రక్షిత,అక్షిత, చింధం తిరుపతి,రామ,రమ్య,ప్రణిత సావనపల్లి మనీషా, హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులతల్లిదండ్రుల మధ్య స్నేహపూరిత సంబంధాలు ఏర్పరుచుకోవాలి

**సూర్య -కోరుట్ల**



ఉపాధ్యాయులువిద్యార్థుల తల్లిదండ్రుల మధ్య స్నేహపూరిత సంబంధాలు ఏర్పరచు కొని బోధన నైపుణ్యాలు మెరుగుపరుచు కోవాలనిమండల విద్యాధికారి గంగుల నరేశం అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలో ని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 3వ రోజు మండల స్థాయి కెపాసిటీ బిల్డింగ్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండలంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత %వాఖీూ% ప్రధానోపాధ్యాయులు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ తెలుగు, ఇంగ్లీష్,గణితం,%జుఎూ% సబ్జెక్ట్స్ లపై డిజిటల్ మోడ్ లో %×ఖీూ% ప్యానెల్ బోర్డ్ లను ఉపయోగించి శిక్షణ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంను సద్వినియోగ పరుచుకోవాలని విద్యార్థులకు %వూ×% (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) నూతన పద్ధతుల్లో విద్యాబోధన,ప్రతి పాఠశాల లో విద్యార్థుల సంఖ్య పెరుగుటకు ప్రతి ఉపాధ్యాయులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మధ్య స్నేహపూరిత సంబంధాలు ఏర్పరచుకోవాలనీ అన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు అందే శివప్రసాద్, సిరిపురం శ్రీనివాస్, అంకం దామోదర్, గంగుల రణధీర్, అన్నం మహేష్, మాసం చిరంజీవి మరియు కోసరి శేఖర్, సీఆర్పీలు గంగాధర్, దేవేందర్, సత్యనారాయణ, మన్విత, జ్యోతి పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ లబ్దిదారుల ఎంపిక కై పరిశీలన

**సూర్య కోరుట్ల రూరల్**



మండల పరిషత్ కోరుట్ల కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధిపొందుటకు దరఖాస్తూ చేసుకున్న ఇబీసి, ఎస్ టీ ,మైనారిటీ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ల లబ్దిదారులకు మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ లు నిర్వహించారు .ఈకార్యక్రమం లో ఎంపీడీఓ వోదెల రామకృష్ణ , ఏపీఎం శంకర్, పలువురు బ్యాంక్ మేనేజర్ లు, ఫీల్డ్ ఆఫీసర్ లు పాల్గొన్నారు. రేపు ఎస్సి కార్పొరేషన్ కు సంబంధించిన లబ్దిదారులకు ఇంటర్వ్యూ లు నిర్వహిస్తామని మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ తెలిపారు.

# సైబర్ నేరగాడి అరెస్ట్

**సూర్య కరీంనగర్**




మానకొండూరు మండలం రంగంపేట గ్రామానికి చెందిన యువకుడిని సైబర్ నేరాల ఉచ్చులోకి లాగి చిత్రహింసలకు గురిచేసిన కేసులో గుజరాత్‌కు చెందిన కీలక నిందితుడిని మనకొండూరు పోలీసులు ఢిల్లీలో అరెస్టు చేశారు. కరీంనగర్ రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ ఈ వివరాలను వెల్లడించారు.రూరల్ ఏసిపి తెలిపిన వివరాల ప్రకారం... రంగంపేటకు చెందిన కొక్కిరాల మధుకర్ రెడ్డి (తండ్రి లక్ష్మారెడ్డి, తాత వీరారెడ్డి) “చైనీస్ జాబ్” అనే టెలిగ్రామ్ ఛానెల్‌లో వచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్‌ను చూసి సంప్రదించాడు. ఆన్‌లైన్ ద్వారా తన వివరాలను పంపగా, ఆ కంపెనీ అతన్ని ఎంపిక చేసింది. హైదరాబాద్ నుండి బ్యాంకాక్‌కు ఫ్లైట్ టికెట్ బుక్ చేశారు. బ్యాంకాక్ చేరుకున్న తర్వాత శ్యామ్ రావు అనే వ్యక్తి వాట్సాప్ ద్వారా మధుకర్ రెడ్డితో మాట్లాడి, ఎయిర్‌పోర్టులో కొత్త సిమ్ కార్డు తీసుకోమని చెప్పాడు. కొత్త సిమ్ తీసుకున్న తర్వాత బ్యాంకాక్ ఎయిర్‌పోర్టు నుండి మైవాడ్డి జిల్లాకు బస్సులో వెళ్ళాడు.మైవాడ్డి బస్ స్టాప్‌లో గుజరాత్‌కు చెందిన హితేష్ అనే వ్యక్తి వాట్సాప్ ద్వారా మధుకర్ రెడ్డిని ఇంటర్వ్యూ చేశాడు. మైవాడ్డి నుండి శ్యామ్ రావు పంపించిన కారులో థాయిలాండ్ సరిహద్దులో ఉన్న హాంగ్ షింగ్ కంపెనీకి మధుకర్ రెడ్డిని తీసుకెళ్లారు. అక్కడ ఒక సంవత్సరం ఉద్యోగం అగ్రిమెంట్ రాసుకొని సంతకం చేయించుకున్నారు. అయితే, ఈ అగ్రిమెంట్ సైబర్ నేరాలు చేసేలా ఉందని మధుకర్ రెడ్డికి తర్వాత అర్థమైంది. సైబర్ నేరాలు చేయమని ఒత్తిడి చేయడమే కాకుండా, చేయకపోతే శిక్షల రూపంలో టార్చర్ చేశారని మధుకర్ రెడ్డి పోలీసులకు వివరించాడు. ఉద్యోగం ఆశచూపి ఇలా ఎంతో మందిని మోసం చేసినట్లు గుర్తించారు.ఈ కేసులో ప్రధాన నిందితుడైన గుజరాత్‌కు చెందిన హితేష్‌ను మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ఆదేశాల మేరకు మయన్మార్ ప్రభుత్వం స్వదేశానికి పంపింది. ఇండియాకు వస్తుండగా, మే 21న ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఎయిర్‌పోర్టులో మనకొండూరు పోలీస్ అధికారులు అతన్ని అరెస్టు చేశారు. అనంతరం కరీంనగర్ కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజరుపరచబడిం ది.సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోవద్దని, ఉద్యోగాల పేరుతో వచ్చే అగ్రిమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని కరీంనగర్ రూరల్ ఏఎస్పి శుభం ప్రకాష్ ప్రజలకు సూచించారు.ఈ కేసును చాకచక్యంగా ఛేధించిన మనకొండూరు ఇన్స్పెక్టర్ సంజీవ్, అతని సిబ్బందిని ఏఎస్పి అభినందించారు.

# నిజమైన వర్కింగ్ జర్నలిస్ట్‌లకు అన్యాయం

## - ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్..

## - వర్కింగ్ జర్నలిస్ట్ కార్యవర్గానికి సన్మానం..

**సూర్య మెట్‌పల్లి:-**

సమాజంలో నిజమైన వర్కింగ్ జర్నలిస్ట్ లకు అన్యాయం జరుగుతుందని వారి సమస్యలు నేటికీ తీరడం లేదని.వర్కింగ్ జర్నలిస్ట్ లకు న్యాయం చెయ్యాలని ప్రయత్నిస్తుంటే తనను కొన్ని రాజకీయ శక్తులు అడ్డుకుంటు న్నాయని.కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గుర ువారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ వర్కింగ్ జర్నలిస్టు ల పరిచయ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నాంపల్లి నమ్మాద్రి, ప్రధాన కార్యదర్శి మేన్నేని వేణురావు,సంయుక్త కార్యదర్శి బిజ్జరపు నవీన్, ఉపాధ్యక్షుడు అరిసె రాజేష్, కోశాధికారి ముదాం శ్రీనివాస్,కార్యనిర్వహణ సభ్యుడు అనుపురం సతీష్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు సౌడల కమలాకర్, గౌరవ సలహాదారులు అలాల శంకర్, సౌకత్ అలీ లను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్ట్ లు సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని, జర్నలిజం లో ప్రతిభ చూపితే సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయని తెలిపారు. జర్నలిస్ట్ లు ప్రజా ప్రయోజనాలు పరమావధిగా భావించాలని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఒత్తిళ్లకు లొంగకుండా సమాచారాన్ని చెరవేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యులు వెంకటరమణ, అల్లె సంతోష్, స్వరూప్, కోటగిరి అరుణ్ గౌడ్,గుజ్జేటి శ్రీనివాస్,పామ్ పట్టి అనిల్, రాచమల్ల చంద్రశేఖర్, వసీం, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# కొడిమ్యాల మండలం లో రైతు ముంగిట్లో శాస్త్రావేత్తలు కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**

గురువారం కొడిమ్యాల మండలంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల శాస్త్రవేత్తలు, ఏరువాక కరీంనగర్ శాస్త్రవేత్తలు మరియు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ తో అనుసంధానమై రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం శ్రీరాముల పల్లి గ్రామములో నిర్వహించడం జరిగింది. డా. శ్రీలత , ఎ డి ర్,శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు సాగు నీటి యాజమాన్యం, పంట మార్పిడి మరియు చెట్లను పెంచడం హార్యవరణాన్ని కాపాడడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. వరి పంటలో నీటి తడులు పంట ఏ ఏ దశలలో ఇస్తే అధిక దిగుబడులు సాధించి నీటిని ఆదా చేయవచ్చు అనే అంశం మీద రైతులకు వివరించారు. పంట మార్పిడి చేయడం వలన చేకూరే లాభాలను మరియు పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా చెట్లు పెంచడం ద్వారా పర్యావరణాన్ని ఏ విధంగా కాపాడవచ్చు అని



అంశాల మీద అవగాహన కల్పించారు. డా.%ఖ%. మదన్ మోహన్ రెడ్డి శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ మాట్లాడుతూ రైతులకు యూరియా మరియు ఇతర ఎరువుల వాడకం, తెగుళ్ళు మరియు పురుగు మందుల వాడకం, రశీదు తీసుకోవడం, విత్తన శుద్ధి చేసుకోవడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. సూచించిన మేరకు మాత్రమే యూరియా వాడాలని లేని యెడల పురుగులు, తెగుళ్ళ ఉధృతి పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యంతో పాటుగా పెట్టుబడులు పెరిగిపోతాయని సూచించారు. విత్తన శుద్ధి ప్రాముఖ్యత, లాభాలు మరియు వివిధ పంటల్లో విత్తన శుద్ధి చేసుకునే విధానాలు, విత్తన శుద్ధికి పంటల వారిగా వాడవలసిన మందులు వాటి మోతాదుల గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి%ూ%. జ్యోతి రైతులు వరి మొక్కజొన్న పంటలనే కాకుండా పామాయిల్ పంటను వేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. వివిధ పంటల యాజమాన్యం, ప్రభుత్వ పథకాలు మరియు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ లో గూర్చి వివరిస్తూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నందు నమోదు చేసుకోవాలని,కేంద్ర ప్రభుత్వం నుంచి అమలు పరిచే వ్యవసాయ పథకాలకు అందుకోవాలని వివరించడం జరిగింది. చివరగా గ్రామం లో ఉసిరి చెట్లు నాటి కార్యక్రమం ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ అసోసియేట్ వేణు, ఏఈవో రాజేష్ మరియు అభ్యుదయ రైతులు , వ్యవసాయ కళాశాల విద్యార్థులు మరియు ఇతర రైతులు హాజరు కావడం జరిగింది.



## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో బీఎస్పీ మండల శాఖ ఆద్వర్యంలో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ 138 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ మండల శాఖ అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ పాల్గొని మాట్లాడుతూ.. 19 వ శతాబ్దంలో హైదరాబాద్ గడ్డపై దళిత జనోద్ధరణ కోసం తన గొంతును వివిపించిన దళిత వైతాళికుడు అని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ దళిత కులంలో పుట్టినందుకు చిన్నతనంలోనే సమాజపు చిన్న చూపును చూశాడు. సామాజిక చైతన్యం ఉంటేనే ఆధిపత్యాన్ని, అణచివేతను ప్రశించవచ్చునని ఆనాడే గుర్తించిన భాగ్యరెడ్డి వర్మ అందుకు చదువుకోవడమే మార్గమని వెనుకబడిన కులంలో పుట్టినంత మాత్రాన వెనకబడ్డట్టు కాదని గుర్తించారని అన్నారు. మన పూర్వీకులు పాలకులే కదా అని నేను పాలకుడిని ఎందుకు కాకూడదు అని తన పేరు చివరన రెడ్డి గా మార్చుకున్నాడు అని అన్నారు. అట్లా బాగయ్య నే భాగ్యరెడ్డిగా మారాడు అని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ పేరే దళిత చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు. హైదరాబాద్ నగర ప్రజలకు తన ప్రాణాలు అడ్డుపెట్టి సేవచేసినందుకు గాను అప్పటి జైన సేవా సంఘం ఆయనకు గుర్తింపుగా వర్మ అన్న బిరుదు ప్రధానం చేయడం జరిగింది అన్నారు. అంటరాని కులాలుగా ముద్ర పడిన వారే ఆది హిందువులుగా నిలిపిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. దేశంలో 7 కోట్ల 4మంది దళితుల సమస్యలు బ్రిటిష్ ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడానికి లండన్లో జరిగే రెండవ రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతుగా బాబాసాహెబ్ అంబేద్కర్ సాగించిన ఉద్యమానికి ఆయన సంఘీభావం తెలిపిన వ్యక్తి అని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ విశ్రాంతి లేకుండా సాగించిన ఉద్యమాల రీత్యా క్షయ వ్యాధితో బాధపడుతూ 18 ఫిబ్రవరి 1939 పరినిర్యాణం చెందాడు అని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ తెలంగాణ గడ్డపై పుట్టిన తొలి దళిత చైతన్య కర దీపిక అని తన జీవితం యావత్తు బహుజన సమాజానికి ఆదర్శం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సిరిసిల్ల నియోజక వర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య, తడగొండ సాయిలు, పసుల నారాయణ, లింగంపల్లి శంకర్, గజ్జెల భూమయ్య, చిర్ర రాజయ్య, గుడిసె భూమరాజు, మంకాలి గంగారాం, లింగంపల్లి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్యవేములవాడ**

హనుమాన్ జయంతిని పునస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.





## వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి.

**సూర్య సారంగాపూర్**

గ్రామాల్లో నూతనంగా గృహ నిర్మాణాలు చేపట్టే యజమానులు తప్పనిసరిగా వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సారంగాపూర్ ఎంపీడీవో చౌడారపు గంగాధర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. గ్రామాలలో డ్రైనేజ్ వ్యవస్థ చివరలో సోక్పిట్నిర్మాణం చేపట్టాలని అన్నారు. నూతన నర్సరీలలో మొక్కల పెంపకం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సలీం,పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లుల విడుదలలో క్లారిటీ ఇవ్వాలి

### - రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటి

### రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిరిమల్ల మేఘరాజు

**సూర్య గంగాధర**

రాష్ట్ర సర్పంచుల సంఘాలు ఏడాదిన్నరగా ఎన్నో సార్లు పోరాటాలు చేసి ఎందరో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నా ఇంకా ప్రభుత్వం మొత్తం పెండింగ్ బిల్స్ ఇవ్వకుండా విడుదల బిల్లులలో క్లారిటీ లేదని రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిరిమల్ల మేఘరాజు అన్నారు.అసలు మొత్తం 12769 సర్పంచులవి ఎంత శాతం పెండింగ్ బిల్స్ ఇచ్చారో తెలుపాలన్నారు. ఎస్ డి ఎఫ్, సిడిఏఫ్,ఎస్ ఎఫ్ సి ఎంత పెండింగ్ లో ఉందో తెలుపాలన్నారు. అస్పష్ట ప్రకటనలతో అరకొర నిధులు ఇచ్చి ప్రజల్లో తప్పుడు సంకేతాలు ఇవ్వడం సబబు కాదన్నారు. గ్రామాల్ని ఆదర్శముగా తీర్చిదిద్దిన తెలంగాణ సర్పంచుల పెండింగ్ బిల్స్ ఇవ్వాలని అన్నారు. పేద మధ్యతరగతి సర్పంచుల ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బిల్స్ మొత్తం ఒకేమాటున ఇవ్వాలని సర్పంచ్ వ్యవస్థని కాపాడాలని కోరుతున్నామన్నారు.




## నేటినుండి రాజీవ్ యువ వికాసంకు ఇంటర్వ్యూలు.

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నేటి నుంచి నాలుగు రోజులపాటు రాజీవ్ యువ వికాసం కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చౌడారపు గంగాధర్ పేర్కొన్నారు. 23వ తేదీన ఎస్టీ కార్పొరేషన్, ఈ బీసీ, మైనార్టీ, క్రిస్టియన్ మైనారిటీ కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు,24 న ఎస్సీ కార్పొరేషన్ కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు, 26 27 న బీసీ కార్పొరేషన్ కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఉదయం 10 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణను సందర్శించిన ప్రిన్సిపల్, డిఆర్పీలు

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అనంత రామ కృష్ణ, జిల్లా రిసోర్స్ పర్సన్ ప్రభాకర్ రెడ్డి లు సందర్శించారు.కార్యక్రమ నిర్వహణ తీరును, ఏర్పాట్లను పరిశీలించారు.రిసోర్సు పర్సన్లు ఉపాధ్యాయులతో చర్చిస్తున్న అంశాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.మధ్యాహ్నం సెషన్ లో అనంత రామకృష్ణ ఉపాధ్యాయులకు ప్రేరణా కలిగించే పలు విషయాలను తెలియజేస్తూ ఉత్సహాన్ని కలిగించారు.ఈ సందర్బంగా మండల విద్యాధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో రిసోర్సు పర్సన్లు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభాకర్, రిసోర్స్ పర్సన్లు జాడి శ్రీనివాస్, గుర్రాల గంగారెడ్డి, గంకిడి వెంకటరమణ రెడ్డి, హైమావతి, సిరిపురం సునిల్, ఈగం సంతోష్,సతీష్, జలపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి

**సూర్య బీర్పూర్**



విద్యాశాఖ ఆదేశాల మేరకు ఇన్ సర్వీస్ ట్రైనింగ్ ఆన్ కెపాసిటీ బిల్డింగ్ ద్వారా మండలంలోని సెకండరీ గ్రేడ్ టీచర్స్ కి ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్స్ కి నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో బీర్పూర్ మండలం జడ్పీహెచ్ఎస్ బీర్పూర్ లో గురువారం నిర్వహించే శిక్షణ కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము సందర్శించినట్టు మండల విద్యాధికారి ఎస్ నాగభూషణం తెలిపారు.శిక్షణ కేంద్రాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాధికారి కె రాము మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల స్థాయికి అనుగుణంగా పాఠశాలలో విద్యాబోధన జరగాలని నేటి ఆధునిక ప్రపంచానికి అనుగుణంగా బోధనలో మార్పులు తీసుకొస్తూ విభిన్న రీతులలో విద్యార్థి శారీరక మానసిక రంగాలలో అభివృద్ధి చెందే విధంగా విద్యాబోధన జరగాలని తెలిపినారు. శిక్షణ ఇచ్చే ఆర్పీలను ఉద్దేశించి శిక్షణ ఇచ్చే విధానాన్ని పరిశీలించి అభినందించినారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడి సన్మానం..

**సూర్య మెట్పల్లి:-**



ఇటీవల నూతనంగా ఎన్నికైన మెట్పల్లి ప్రెస్ క్లబ్ వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కార్యవర్గం తో పాటు వర్కింగ్ జర్నలిస్ట్ లను ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు గురువారం ఘనంగా సన్మానించి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నాంపల్లి నమ్మాద్రి, ప్రధాన కార్యదర్శి మేన్నేని వేణురావు,సంయుక్త కార్యదర్శి బిజ్జరపు నవీన్, ఉపాధ్యక్షుడు అరిసె రాజేష్, కోశాధికారి ముదాం శ్రీనివాస్,కార్యనిర్వహణ సభ్యుడు అనుపురం సతీష్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు సౌదల కమలాకర్, గౌరవ సలహాదారులు అలాల శంకర్, సౌకత్ అలీ, వర్కింగ్ జర్నలిస్ట్ లు వెంకటరమణ, అల్లె సంతోష్, స్వరూప్, కోటగిరి అరుణ్ గౌడ్,గుజ్జేటి శ్రీనివాస్,పామ్ పట్టి అనిల్, రాచమల్ల చంద్రశేఖర్, వసీం, ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు కోట కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయకపోతే పోరాటానికి సిద్ధం

## - ఐఎన్టియుసి ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తీసుకువచ్చిన కొత్త బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఐఎన్టియుసి యూనియన్ ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు. సెంటినరీ కాలనీ లోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఐఎన్టీయూసీ యూనియన్ జనరల్ సెక్రటరీ, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో కార్మికుల కొరకు పోరాటం చేయడం జరుగుతుందని, సింగరేణి మేనేజ్మెంట్ ఇటీవల విడుదల చేసిన బదిలీ నిబంధనల సర్క్యులర్ పూర్తిగా కార్మికుల అభ్యున్నతికి వ్యతిరేకంగా ఉందని, ఇప్పటికే సెక్రటరీ జనరల్, మినిమం వెజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ కి, డైరెక్టర్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు ఇచ్చిన సర్క్యులర్ లలో ముఖ్యంగా పర్చేజ్ డిపార్ట్మెంట్, కోల్ బ్రాంచ్, స్టోర్స్, రిక్రూట్మెంట్ సెల్, అకౌంట్స్ వంటి ముఖ్యమైన పోస్టుల్లో పనిచేసే ఉద్యోగులు కనీసం 4 సంవత్సరాల సేవ పూర్తి చేసినపుడే బదిలీకి అర్హులు కావాలన్న నిబంధన, ఈ కీలక పోస్టుల్లో ఇప్పటికే పని చేసిన ఉద్యోగులను మళ్లీ నియమించరాదన్న నిబంధన, పర్మినెంట్ ఉద్యోగి బదిలీ కోసం కనీసం 3 సంవత్సరాల సేవ అవసరమన్న నిబంధన, ఉద్యోగ జీవితంలో కేవలం రెండు సార్లు మాత్రమే రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్‌కు అవకాశం ఇవ్వడం, మ్యూచువల్ ట్రాన్స్ఫర్‌కు 10 సంవత్సరాల లోపు సంబంధిత ఏరియాలో పని చేసిన అనుభవం ఉండకూడదన్న నిబంధన వంటివి, ఇవన్నీ సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కఠినంగా ఏర్పాటు చేసారన్నారు. ఈ విధానాలు ఉద్యోగుల్లో తీవ్రమైన మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నాయని, కుటుంబ జీవితం, ఉద్యోగ భద్రతపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయని పేర్కొన్నారు. అంతేకాక, ఈ విధానాలు సంస్థ ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రభావితం చేసే అవకాశముందని, కార్మికుల మనోభావాలను గౌరవించకుండా, గుర్తింపు సంఘాలతో సంప్రదించకుండా తీసుకొచ్చిన ఈ సర్క్యులర్‌ను ఐఎన్టీయూసీ యూనియన్ పూర్తిగా వ్యతిరేకిస్తోందన్నారు. దీనిని వెనుకకు తీసుకోకపోతే మరో కార్మిక పోరాటం చేయడం జరుగుతుందని హెచ్చరించారు. దీనిలో భాగంగా ప్రతి మైన్, డిపార్ట్మెంట్ లలో విధులకు హాజరయ్యే ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శులు గడ్డం తిరుపతి యాదవ్, ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి, మద్ది రాజ్ కుమార్, సోషల్ మీడియా ఇంచార్జి మేకల మారుతి యాదవ్, సెక్యూరిటీ విభాగం అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఏరువాక కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లకు బిల్లులు మంజూరు చేసిన ప్రకటన అవాస్తవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్రంలోని సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు మంజూరు అంటు ప్రభుత్వం చేసిన ప్రకటనలు అవాస్తవమని హైదరాబాద్ తెలంగాణ సచివాలయంలో పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్‌కి తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ వినతి పత్రం అందజేశారు. తక్షణమే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి అని అనేకమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకొని మరణిస్తుంటే, సర్పంచులు ఆందోళన కార్యక్రమాలు చేస్తుంటే, ఇటీవల ప్రభుత్వం రూ.153 కోట్లు నిధులు విడుదల చేశామని చెప్పడం దాంట్లో సర్పంచ్ల పెండింగ్ బిల్లులు ఇచ్చామనే దాంట్లో సర్పంచులకు ఎలాంటి ప్రయోజనం లేదని తెలిపారు. ఎస్ డి ఎఫ్ నిధులు కాంట్రాక్ట్ వారు చేసిన బిల్లులే, సర్పంచులు పనులు చేసిన బిల్లులు కావని తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఎంబి రికార్డులు ఏఈ, డిఈలతో చెక్ మేజర్ అయిన ఎస్ ఎఫ్ సి నిధులు విడుదల చేయాలని, గ్రామ పంచాయతీలలో పాలకవర్గం తీర్మాణం చేసి పూర్తి చేసిన పనుల బిల్లులు మంజూరు చేయాలనీ, ఏం ఎన్ ఆర్ఈజిఎస్ పెండింగ్ బిల్లులు పూర్తిగా మంజూరు చేయాలనీ, గ్రామ పంచాయతీలలో సర్పంచ్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు పూర్తిగా చెల్లించి సర్పంచ్లను ఆదుకోవాలని, సర్పంచుల పట్ల ప్రభుత్వం భావం కక్ష సాధింపు చర్యలు తగదని,రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులకు రావలసిన బకాయి నిధుల వివరాలు ప్రభుత్వ వద్ద ఉన్నవని, తగు నిధులు పూర్తిస్థాయిలో మంజూరు చేసి సర్పంచులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య, కోశాధికారి పూడూరి నవీన్ గౌడ్, జెఏసి నాయకులు బస్వపురం అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ కుటుంబానికి సిఐటియు ఆర్థిక సహాయం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన సీనియర్ జర్నలిస్టు బందెల రాజశేఖర్ కుటుంబానికి కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాతి పల్లి గ్రామంలో తన ఇంటి వద్ద సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంల గురువారం 32,600 రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, పూర్వ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఐటియు ఉద్యమ నిర్మాతల్లో ఒకరు, సింగరేణి గని కార్మిక ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పర్స సత్యనారాయణ 10వ వర్ధంతిని పురస్కరించుకొని సేవ కార్యక్రమంలో భాగంగా కార్మికులు, ఉద్యోగుల నుండి సేకరించిన నిధిని ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా బందెల రాజశేఖర్‌కి ఆర్థిక సహకారం అందించడం జరిగిందన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ బందెల రాజశేఖర్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని, అనంతరం కార్మిక వర్గ దినపత్రికలైన ప్రజాశక్తి, నవ తెలంగాణలో సుదీర్ఘకాలం పాత్రికేయునిగా పనిచేశారని, ఇలాంటి కామ్రేడ్ కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహకారం అందించడం బాధ్యతగా భావించామన్నారు. సిఐటియు కార్మిక వర్గ పోరాటాలు, ఉద్యమాలు తోపాటు ఇలాంటి ఆపదలు సంభవించినప్పుడు తనవంతుగా సహాయ సహకారాలు అందించే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, సిఐటియు జిల్లా కమిటీ చేసిన ఈ కార్యక్రమానికి మానవతా దృక్పథంతో విరాళాలు అందించిన నాయకులకు, కార్యకర్తలకు, కార్మికులకు శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్, బిక్షపతి, మెండే శ్రీనివాస్, సహాయ కార్యదర్శిలు యం, రామాచారి, సిపెల్లి రవీందర్, నాయకులు మేదరి సారయ్య, ఆరేపల్లి రాజమౌళి, ఎం, ఏ గౌస్ఉద్దీన్, అంబాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ

**సూర్య మల్లాపూర్**



మండల కేంద్రంతో పాటు ముత్యంపేట్, సాతారం, వేంపల్లిలో పలు ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణాలలో ఏడిఏ దండ రమేష్ గురువారం ఆకస్మిక తనిఖీలు చేసారు. ఈ సందర్భంగా ఏడిఏ రమేష్ మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు విక్రయించాలని, విక్రయాలన్నింటికీ విధిగా బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. సరైన బిల్లులు ఇవ్వని, అమ్మకాల రికార్డులు నిర్వహించని దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రైతులు తప్పకుండా లైసెన్స్ కలిగిన దుకాణాల్లోనే కొనుగోలు చేయాలని అన్నారు. అనంతరం మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య మాట్లాడుతూ.. పిఎం కిసాన్ పొందాలంటే భూయజమాని వివరాలు ఆదార్ కార్డ్‌తో ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి రైతులు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్‌తో లింకు చేయబడిన ఫోను తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని తెలిపారు.

# రైతులకు అందుబాటులో జీలుగు విత్తనాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలో 50 శాతం సబ్సిడీపై జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ తెలిపారు. డిసిఎంఎస్ కమాన్ పూర్, డిసిఎంసి గుండారం, ఏఆర్ఎస్ కె కమాన్ పూర్‌లో రైతులకు జిలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సబ్సిడీ పోను రైతు 2138 రూపాయలు చెల్లించాలని తెలిపారు. పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డులు సమర్పించి పర్మిట్ పొంది విక్రయ కేంద్రాలలో విత్తనాలు తీసుకోవాలని తెలిపారు. పచ్చి రొట్టె ఎరువులు అయినా జీలుగు విత్తనాల వాడటం వల్ల భూసారం పెంపొంద పడుతుందని సేంద్రియ కర్బనం వృద్ధి చెంది నీటి నిలువ శాతం పెరగడం వల్ల అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. అదేవిధంగా జీడిగా వాడటం వల్ల నత్రజని మొక్కకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. యూరియా వినియోగం తగ్గి పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు. వివరాలకు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

# బదిలీపై వెళుతున్న అధికారికి ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివి జన్ వకీల్ పల్లి గనిలో గ్రూప్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించి బదిలీపై కొత్తగూడెం ఏరియా కార్పొరేట్‌కు వెళ్తున్న చంద్రశేఖర్‌ని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య మరియు ఇతర ముఖ్య అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్యోగులు వారితో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఉద్యోగ జీవితంలో బదిలీ అనేది సాధారణమైన విషయమని వెళ్లిన చోట కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి సంస్థకు మరియు వ్యక్తిగతంగా మంచి పేరు సంపాదించుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓసీపీ-3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, వకీల్ పల్లి ఏజెంట్ ఏ నెహ్రూ, అఫీషియటింగ్ ఎస్ఓటు జిఎం సంతోష్ కుమార్, డీజీఎం పర్సనల్ అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, సివిల్ డిజిఎం ధనుంజయ, ఐఇ డీజీఎం మురళి కృష్ణ, స్టోర్స్ డీజీఎం సుజన్ మెహ్రా, డీజీఎం నిమ్ ఎస్ డి ఎం హుస్సేనీ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర,ఎస్ ఈ పవర్ సిస్టం, ఓసీపీ-3 మేనేజర్ భరత్ కుమార్, పవర్ సిస్టం ఎస్ఈ నరసింహులు, సిస్టం ప్రోగ్రామర్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ పూడిక తీత పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ఎస్సారెస్పీ కాల్వలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**సూర్య- సుల్తానాబాద్**



జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టబోయే కాలువల పూడికతీత పనులను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో ఎస్సారెస్పీ కాలువలను కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ హర్ష మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో కాల్వలను వర్షా కాలంలోగా మేయిన్ కేనాల్‌తో పాటు డిస్ట్రిబ్యూటరీ కాలువలు కూడా పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, రాబోయే 20 రోజుల లోగా కాల్వల పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను అధిక సంఖ్యలో నియమించి వర్షా కాలం లోపు కాల్వ పూడికతీత పనులు పూర్తి చేయాలని, కాల్వ చివరి ఆయకట్టు వరకు నీటి ప్రవాహం చేరుకునేలా పనులు జరగాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎంపీ ఓ షబ్బీర్, ఏపిఓ రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### నేను బతికినంతవరకూ ఎల్లారెడ్డికి

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు తీసుకురావడమే నా లక్ష్యం

**- ఎమ్మెల్యే మదన్ మోహన్**

**- ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందచేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎల్లారెడ్డి మండల పరిధిలోని గ్రామాలకు చెందిన 350 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే మదన్మోహన్ తెలిపారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ ఇందిరమ్మ లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఎల్లారెడ్డి నియోజక వర్గ పేదల సొంత ఇంటి కల కలగనే మిగిలిపోయింది. గత ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే నియోజకవర్గానికి 3500 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయి అని తెలిపారు. ప్రజలకు సొంత ఇంటి ఒక కల. ప్రజలు అందరు తమకు సొంత ఇల్లు ఉండాలని కోరుకుంటారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే మదన్మోహన్ తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గృహ నిర్మాణ శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు కురుమ సాయిబాబా, పాఠకుల వినోద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మా రెడ్డి రజిత, ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్తా మాల ప్రశాంత్ గౌడ్, మా రెడ్డి వెంకట్రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసిలు ఉషా గౌడ్, చిన్న బాలి సామేల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ గొల్లపల్లి మల్లేష్, మంచిర్యాల విద్యాసాగర్, గాదే తిరుపతి, వెల్లుట్ల ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు కొయ్యల రాజా గౌడ్ మాజీ ఎంపీటీసీ శకావతలి, వెల్లుట్ల సంతోష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ మహిళ నాయకురాలు అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల**



భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యాక్రమములో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ దళిత ఉద్యమానికి పునాదులు వేసిన ప్రముఖ సంఘ సంస్కర్త. హైదరాబాద్ సంస్థానంలో ఆయన చేసిన కృషి సామాజిక న్యాయం, విద్యా అభివృద్ధి, దురాచారాల నిర్మూలన వంటి అనేక రంగాల్లో మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు. మొదట దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్రమండలి, మన్యసంఘం, సంఘసంస్కార నాటకమండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరాబాదు ప్రాంతంలో సంఘసంస్కరణలకై కృషిచేశాడన్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం మే 22న ఆయన జయంతిని ఘనంగానిర్వహిస్తునామని అన్నారు. భాగ్యరెడ్డివర్మ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో SB డిఎస్పి వెంకటరమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, RSI రమేష్, DPO,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి 8 వ వార్షికోత్సవం

**- వార్షికోత్సవంలో పాల్గొన్న జాగృతి రాష్ట్ర యువ అధ్యక్షుడు సంపత్ గౌడ్**

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి 8 వ వార్షికోత్సవం, కళ్యాణ మహోత్సవం గౌడ సంఘం ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవ వేడుకల్లో జాగృతి రాష్ట్ర యువ అధ్యక్షుడు సంపత్ గౌడ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు పడాలని వేడుకున్నారు. అనంతరం గౌడ సంఘ సభ్యులు సంపత్ గౌడ్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు యాద గౌడ్, జనరల్ సెక్రెటరీ వంశీకృష్ణ గౌడ్,గౌడ సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, మచందర్ గౌడ్,సంతోష్ గౌడ్,సాయ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి 8వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి 8వ వార్షికోత్సవం, కళ్యాణ మహోత్సవంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ను గౌడ సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, నాగిరెడ్డిపేట్ మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, మండల గౌడ సంఘ అధ్యక్షులు యాద గౌడ్, నాగిరెడ్డిపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ వంశీకృష్ణ గౌడ్, గౌడ సంఘం ప్రెసిడెంట్ మచ్చందర్ గౌడ్, క్యాషియర్ యాద గౌడ్, మహేందర్ గౌడ్, సాయిబాబా గౌడ్, పోష గౌడ్ ,వెంక గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## అదుపుతప్పి వడ్ల లారీ బోల్తా

**సూర్య ,నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రామాలయం వద్ద గురువారం సాయంత్రం ప్రధాన రహదారిపై వడ్ల లారీ అదుపుతప్పి బోల్తా పడింది. నాగిరెడ్డిపేట్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని నింపుకొని బిచ్కుంద మండలానికి రైస్ మిల్ కు వెళుతుండగా హైదరాబాద్ – బోధన్ ప్రధాన రహదారిపై మండల కేంద్రంలోని రామాలయం వద్ద వడ్ల లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ జాఫర్ స్వల్పంగా గాయపడ్డాడు. అతన్ని చికిత్స నిమిత్తం స్థానికులు మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

## భావి తరాలకు మార్గదర్శకులు ఉపాధ్యాయులు

**సూర్య,రాయికల్**



భావి తరాలకు మార్గదర్శకులు ఉపాధ్యాయులు అని శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాల ఉపన్యాసకులు డాక్టర్ పడాల తిరుపతి అన్నారు.రాయికల్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణా సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన డా.తిరుపతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులు అని,భావి తరాలకు మార్గదర్శకులు అని, విద్యారంగంలో వస్తున్న మార్పులను స్వాగతించాలని ఆయన అన్నారు.నిరంతరం తమ బోధనా నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడానికి కృషి చేసినప్పుడు,విద్యారంగంలో చెరుగని ముద్ర వేయగలరని అన్నారు.తాను చదివిన పాఠశాలకు తాను అతిథిగా హాజరు కావడం తన గురువుల ఆశీర్వాదం వల్లనే అని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ ఉపాధ్యాయులలో ప్రేరణ కల్పించిన తిరుపతిని అభినందిస్తూ సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అభయ్ రాజ్,జిల్లా రిసోర్స్ పర్సన్ రాజేందర్,మండల రిసోర్స్ పర్సన్‌లు వేల్పుల గంగారాజం,దొంతి సతీష్,ఎలిగేటి నరేష్,జితేందర్, ఉషకోల రాము, హరికృష్ణ,రాజ్ మహ్మద్,సీసీవో వెంకటేశ్వరరావు,సీఆర్పీలు కుడుకల రవీందర్, సత్యనారాయణ, శ్రీనివాస్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత వైతాళికుడు, సంఘ సంస్కర్త భాగ్యరెడ్డివర్మ

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘ సంస్కర్త, దళిత వైతాళికుడని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే కొనియాడారు.గురువారం భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం దళితుల హక్కులు, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని, హైదరాబాద్ సంస్థానంలో అనేక దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వేల మంది విద్యార్థులకు విద్య అందించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడని కొనియాడారు.స్వాతంత్ర్య రాక ముందే సమాజంలో నెలకొని ఉన్న అనేక సామాజిక వివక్షత లు,అసమానతలు,మూఢ నమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారని వెల్లడించారు.

## సీసి రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య మల్లాపూర్**



మండల కేంద్రంలోని దుర్గమ్మ కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మంజూరైన ఐదు లక్షల రూపాయల విలువగల సిసి రోడ్ డ్రైనేజ్ పనులను స్థానిక బిఆర్ఎస్ నాయకులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇచ్చిన మాట నిలబెట్టుకునె నాయకుడు ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అని అన్నారు. మార్నింగ్ వాక్‌లో కాలనీ వాసులు సమస్యలను తెలుపగా పరిష్కారిస్తాని హామీ ఇచ్చారని నేడు సీసి పనులు చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కాలనీ వాసులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు లింగస్వామి గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిరెడ్డి లక్ష్మణ్, నాయకులు బద్దినపల్లి ప్రేమ్, డబ్బా రమేష్ రెడ్డి, కొమ్ముల జీవన్ రెడ్డి, కోడూరి బిక్షపతి, నల్ల రాజేశ్వర్, దళిత రాజు, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఏసిపిగా వి. మాధవి నియామకం

**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిసిన వి. మాధవి**

**సూర్య కరీంనగర్**



హుజురాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి)గా వి.మాధవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా, ఆమె కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంను మర్యాద పూర్వకంగా కలిశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏసిపి మాధవి, కమిషనర్ గౌష్ ఆలంకు పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఏసిపి మాధవికి శుభాకాం క్షలు తెలియజేస్తూ, ఆమెకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. హుజురాబాద్ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మాధవి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఏసిపి మాధవి మాట్లాడుతూ, హుజురాబాద్ ప్రాంతంలో ప్రజలకు అందు బాటులో ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మార్గదర్శనంలో పని చేస్తానని ఆమె పేర్కొన్నారు.

# పాత్రికేయుల సమస్యలపై సమిష్టి పోరు

## - నూతన అక్రిడిటేషన్ లను వెంటనే జారీ చేయాలి. - జర్నలిస్టులకు అండగా టీడబ్ల్యూజేఎఫ్. - రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

**సూర్య జగిత్యాల:**



రాష్ట్రంలోని జర్నలిస్టులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యల పై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయనపిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి సంఘంలో సభ్యత్వం పొందడం ద్వారా సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. గురువారం జగిత్యాలలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ముఖ్య నేతల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని, నూతన అక్రిడిటేషన్ల ప్రక్రియను జాప్యం చేస్తూ కాలం వెళ్లదీస్తుందని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం నూతన అక్రిడేషన్ను వెంటనే జారీ చేసే ప్రక్రియను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.జర్నలిస్టులంతా ఏకమై రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. అలాంటి సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చిన్న,పెద్ద పత్రికల జర్నలిస్టులు, యువ జర్నలిస్టులు, ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మాసాల్లో అన్ని జిల్లా మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, వేములవాడ అధ్యక్షుడు తొగరి కరుణాకర్, జగిత్యాల జిల్లా సంయుక్త కార్యదర్శులు రేణిగుంట శ్రీనివాస్, రాగం రమేష్, సీనియర్ పాత్రికేయులు ఎం రవీందర్ రావు, కాంతారావు, మాణిక్యం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

**సన్నాహక కమిటీ ఏర్పాటు**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా మహాసభ నిర్వహణకు ఐదుగురు సభ్యులతో సన్నాహక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో ద్యావర సంజీవ రాజు(సూర్య), ఎ. కిషన్ రెడ్డి(ప్రజాపక్షం), ఆర్.శ్రీనివాస్(మనం), రాగం రమేష్(నేటి కేసరి), ఎ.లింగారెడ్డి(పృధ్వీ న్యూస్)సభ్యులుగా ఉన్నారు.

## అకాల వర్షంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-కోరుట్ల ఎస్సై శ్రీకాంత్**

**సూర్య- కోరుట్ల**



గత రెండు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలతో కోరుట్ల పట్టణ, మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల ఎస్సై ఎస్. శ్రీకాంత్ సూచించారు. వర్షాల కారణంగా మెరుపులు పడుతున్న సమయంలో ఇంట్లో నుండి బయటకు వెళ్లకుండా ఉండాలని అలాగే సమీపంలోని భవనం లేదా సురక్షితమైన ప్రదేశాలలో ఆశ్రయం పొందాలన్నారు. మెరుపుల సమయంలో ఇంట్లో ఉన్న ఎలక్ట్రికల్ పరికరాలను ప్లగ్ నుంచి తొలగించి వాటిని వాడకుండా ఉండాలని ఇది విద్యుత్ షాక్ను నివారించడంలో సహాయపడుతుందన్నారు. అలాగే లోహ పదార్థాలకు దూరంగా ఉండి వర్షం సమయంలో కంచెలపై, బట్టలు ఆరవేసి తీగల వంటి లోహ వస్తువులను తాకకుండా ఉండాలని ఇవి విద్యుత్ ప్రవాహాన్ని తీసుకునే అవకాశం ఉంటుందన్నారు తద్వారా కరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఉంటుందని, ఉరుము వినిపిస్తే మెరుపు ఆ సమయంలోనే ఉంటుందని అప్పుడు మీరు వెలుతురుగా ఉండే ప్రదేశాలను లేదా ఎత్తైన వస్తువుల సమీపంలో ఉండకూడదన్నారు. ఇలాంటి కొన్ని సూచనలను పాటిస్తే ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా ఉంటుందని ఎస్సై ప్రజలకు సూచించారు

## ఘనంగా శ్రీ గంగాదేవి సహిత శివ పార్వతుల కళ్యాణం

**సూర్య ,రాయికల్**



రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామములో పెద్ద చెరువు కట్టపైన కొలువు దీరిన శ్రీ గంగాదేవి సహిత శివపార్వతుల కల్యాణం పండితులు చెరుకు మహేశ్వర శర్మ అధ్వర్యములో అంగరంగ వైభవముగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి,తమ మొక్కులని చెల్లించుకున్నారు.ఈ కార్యక్రములో గంగపుత్ర సంఘం అధ్యక్షులు కామని రాజేశం,మాసాపట రమేశ్, మల్లయ్య,చంద్ర ప్రకాశ్,నర్సరెడ్డి,నరేశ్ కుమార్,రాజం, చిన్న రాజం,గంగ నర్సయ్య,నడిపి నర్సయ్య,హరీశ్,ప్రభాస్,అరవింద్,రాజు,అజయ్, విజయ్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా అంజన్న జయంతి

**సూర్య కోరుట్ల రూరల్**



కల్లూరులో ఘనంగా పెద్ద హనుమాన్ జయంతి కనుల పండువగా నిర్వహించారు, గ్రామంలో కొలువై ఉన్నటు వంటి వీర హనుమాన్ ఆలయంలో ఉదయ పూర్వమే శ్రీ. వీరాంజనేయ స్వామికి అభిషేక, అర్చనలు అర్చకులు నిర్వహించారు స్వామివారికి ఆంజనేయ అష్టోత్తర శతనామాలతో పుష్పాదన సమర్పిస్తూ అర్చనలు వైభవంగా నిర్వహించారు భక్తులు స్వామి వారికి వడమాలలు తమలపాకు చందనాలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు, అనంతరం తీర్థ ప్రసాద వినియోగం, మహా అన్నదానం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నదానం స్వీకరించారు, గ్రామ మాజీ సర్పంచ్ వనస్థడుపుల అంజయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన విత్తన వ్యక్తగా వ్యవహరించారు. కోరుట్ల పట్టణానికి చెందిన పలువురు యువకులు ఈ యొక్క అన్నదాన కార్యక్రమంనికి ఆర్థిక సహాయం సహకారాలు నిర్వహించడం ఆనందదాయకం అలాంటి దాతల పేరు కూడా అంజన్న ధయ ఉంటె చాలని ఎలాంటి సహాయ సహకారాలకైన ఎల్లవేళలా ముందు ఉంటామని వారు తెలిపారు, వారికి పేరుపేరునా కల్లూరు గ్రామం పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొంతుల దేవేందర్ గంజి రాజు. కనకయ్య మల్లయ్య. వి రాజు. నరసయ్య లక్ష్మీనారాయణ. మల్లారెడ్డి. శేఖర్ గజం కిషన్ రవి ప్రధాన అర్చకులు శ్రీ నారంభట్ల భరద్వాజ పంతులుచే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అంజయ్య తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కోరుట్ల పట్టణానికి చెందిన 9,67,000/- తొమ్మిది లక్షల ఆరవై ఏడువేళ రూపాయల విలువగల 35 సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటుకోరుట్ల మండలానికి చెందిన 5,20,000/- ఐదు లక్షల ఇరవైవేళ రూపాయల విలువగల 19 సీఎంఆర్ చెక్కులుమొత్తం 1,487,000/- పద్నాలుగు లక్షల ఎనభై ఏడువేళ రూపాయల విలువగల 54 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు చీటీ వెంకట్రావు, తోట నారాయణ, దారిశెట్టి రాజేష్, కాశిరెడ్డి మోహన్ రెడ్డి, బండి భూమయ్య, సందయ్య, నాగేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా మౌలిక వసతుల కోసం....
## మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పణ

**సూర్య కోరుట్ల టౌన్**



కొరుట్లలో బక్రీద్ పర్వదినం సందర్భాన్ని దృష్టిలో ఉంచుకుని,ఈద్గాహ్ మైదానంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం ఈద్గాహ్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అస్రార్, ఉపాధ్యక్షులు ముజఫ్ఫర్,సమాజ్‌వాదీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ముజాహిద్,నాలుగో వార్డ్ మాజీ కౌన్సిలర్ సాబీర్ అలీ,ఈద్గా మస్జిద్ ఇమామ్ ముజఫర్ మొహయ్యుద్దీన్ హైదర్ మరియు ప్రముఖ సామాజిక కార్యకర్త అబ్దుల్ రహీమ్ కలిసి మున్సిపల్ కమీషనర్ మారుతిప్రసాద్ కి వినతిపత్రం అందజేశారు.ఈద్ రోజున వేలాది మంది ముస్లింలు ప్రార్థన కోసం హాజరయ్యే నేపథ్యంలో ప్రాంగణంలో శుభ్రత,మంచినీరు,విద్యుత్, భద్రత వంటి సదుపాయాలను ముందస్తుగా కల్పించాలని కోరారు.గత సంవత్సరాల్లో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు


**సూర్య ఎండపల్లి**



హనుమాన్ జయంతి పురస్కరించుకొని గురువారం ఎండపల్లి మండలంలోని ఉండేడ, ముంజంపల్లి మారేడుపల్లి సూరారం పాత గూడూర్, రాజారాం పల్లి, గుల్లకోట, చెర్లపల్లి, అంబారిపేట, కొత్తపేట కొండాపూర్, ఎండపల్లి, శానబండ,, గోడిసెల పేట, పడకల్ గ్రామాల లోని హనుమాన్ దేవాలయాల్లో పెద్ద జయంతి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉండేడ, గ్రామంలో అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో పూజారి పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎకీ న్ పుర్లో గురువారం శ్రీ పంచ ముఖి హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి భక్తులు ఉదయం నుండి పూజలు నిర్వ హించి ముక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి వేడుకలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు ఆయనను శాలువలతో ఘనంగా సన్మానించారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి


**రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ డిమాండ్**

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తాళ్ల ధర్మారం కమ్మునూర్ కోల్వాయి తుంగూర్ బీర్పూర్ తడిసిన వడ్ల సెంటర్లను సందర్శించిన రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే అకాల వర్షాలకు వడ్లు వడ్ల బస్తాలు తడిసినాయని గవ్వల శ్రీకాంత్ అన్నారు.గత నెల రోజులకు పైన కోసి సెంటర్లో ఆరబెట్టి మసూర్ వచ్చిన వడ్లు జోకకుండా జోకిన వడ్లు వాహనాలలో తరలించకుండా కావాలని సొసైటీ అధికారులు ఐకెపి అధికారులు నిమ్మకు నేరెత్తినట్టు ఉండటం వలన వడ్లు వడ్ల బస్తాలు తడిసినాయాని అన్నారు దేశంలో రాష్ట్రంలో లారీలు డీసీఎం లు వాహనాలు లేవా ఎందుకు సెంటర్లలో ఇన్ని రోజుల తరబడి వడ్లు ఉన్నాయని ప్రశ్నించారు. రైతులని నట్టేట ముంచటానికి ఎంత లేటుగా జోగితే అంత కమిషన్లు వస్తాయని లేదా ఎక్కువ తూకం 3 నుంచి 5 కిలోలు అదనంగా బస్తకు తీసుకెళ్లచ్చని వాటిని వివిధ పేర్ల మీద డబ్బులు సంపాదించావచ్చని భావించి రైతుల జీవితాలతో చేలగాటమాడుతున్నారని గవ్వల శ్రీకాంత్ అన్నారు.వెంటనే తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే బాధ్యత వహించి యధావిధిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంచిత్ బహుజన్ ఆఘాడీ పార్టీ తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం దళిత బహుజన పార్టీ నేతకాని మహార్ కుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు మీసాల లింగం, మీసాల చంద్రయ్య, వెల్మ కృష్ణారెడ్డి, దూస అర్చన, దుస లక్ష్మణ్, కొమురె లక్ష్మి, కొమురె జమున, కొమురె వంశీ, దూస నరసవ్వ, మరవేని నర్మద, కుంభాల హెూసవ గంగాధర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ..

**సూర్య మెట్‌పల్లి:-**



పట్టణం, మండలం కు చెందిన 64 మందికి మంజూరైన సుమారు తొమ్మిది లక్షల 27 వేల ఐదు వందల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగడి పురుషోత్తం, జియా ఉల్ హక్, ఒజ్జెల శ్రీనివాస్, పింజారి హరీష్, తిరుపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.